# కరీంనగర్ వార్త



బుధవారం 17, ఆగష్టు 2022    16 పేజీలు


## సామూహిక జాతీయ గీతాలాపన
# విజయవంతం

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం చేపట్టిన సామూహిక జాతీయగీతాలాపన కార్యక్రమం విజయవంతమైంది. అన్ని గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయగీతాన్ని ఆలపించారు. ఆయా గ్రామాల పంచాయతీ పాలకవర్గాలు, సిబ్బంది, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు. నిర్దేశించిన సమయానికి అందరూ ఒక చోటుకు చేరుకోవాలని ఉదయమే పట్టణంలో మైక్ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు సెంటర్‌కు తరలివచ్చారు. పట్టణ పౌరులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మహిళలతో ఒక చోటుకు చేరుకుని గీతాలాపన చేశారు.

**పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు**


వివరాలు లోపలి పేజీల్లో





ఇండియా సూపర్ సాఫ్ట్ పవర్‌గా ఎదగాలి 16లో...

సామూహిక గీతాలాపనలో నేతలు గంగుల, వినోద్‌కుమార్





2లో


## కరీంనగర్‌లో కిడ్నాప్..
# కలకలం

**ఒకటిన్నరేళ్ల చిన్నారి అపహరణ**
**6 గంటల్లో ఛేదించిన పోలీసులు**
**ఇద్దరు నిందితుల అరెస్ట్**

కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:
**కరీంనగర్ జిల్లా కేంద్రంలో చిన్నారి కిడ్నాప్ కలకలం రేపింది. బాలిక కిడ్నాప్ కేసును కరీంనగర్ పోలీసులు ఆరు గంటల్లోనే ఛేధించారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పజెప్పారు. నిందితులిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు.**

కరీంనగర్‌లోని అశోక్‌నగర్‌కు చెందిన మహమ్మద్ కుత్బోద్దీన్ (30) మాసం వ్యాపారం చేస్తూ నివసిస్తున్నాడు. సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఇంటి బయట ఆడుకుంటున్న తన కూతురు కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎంత వెతికినా కనిపించలేదు.



## భూ కబ్జాలకు పాల్పడుతున్న
# ఎమ్మెల్యేలు


2లో...


**-అక్రమ ఇసుక రవాణాలో అధికారుల వాహనాలు**
**-కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్**

మానకొండూర్, ప్రభాతవార్త:
పలువురు ఎమ్మెల్యేలు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం గట్టు దుద్దెనపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విహారయాత్రల పేరుతో తిరగడమే తప్ప ఏనాడూ ప్రజలు, రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర ధరలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. 2014లో నేను కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు కరీంనగర్, వరంగల్ ప్రధాన
















# కరీంనగర్‌లో కిడ్నాప్ కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో పొరుగున నివసించే ఓ కుటుంబం ద్వారా శిశువును ఒక ఆటో డ్రైవర్ తన ఆటోలో తీసుకెళ్తున్న విషయం గమనించినట్లు తెలిపారు. తమ పాపను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆటోలో తీసుకెళ్లారని రాత్రి పది గంటల సమయంలో కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ సమాచారం అందించారు. బాలిక అపహరణకు గురయ్యిందనే సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి పలు బృందాలుగా విడిపోయి 6 గంటల్లోనే కేసును చేదించి శిశువును సుక్షితంగా తల్లి ఒడికి చేర్చారు.

**చాకచక్యంగా...**

పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారు. కిడ్నాప్ సమాచారం అందుకున్న కరీంనగర్ వన్‌టౌన్ సిఐ నటేష్ గౌడ్ ఏసిపి తుల శ్రీనివాసరావుకు సమాచారమిచ్చి స్పెషల్ టీంలను రంగంలోకి దింపారు. సిసి కెమెరాల ఆధారంగా పాప ఆచూకీ కోసం ఓ పోలీసు టీం ఆరా తీస్తుండగా మరికొన్ని టీంలు రాజీవ్ నగర్ తదితర ప్రాంతాల్లో గాలించడం ఆరంభించాయి. కరీంనగర్ టౌన్ సిఐ తుల శ్రీనివాసరావు ఆద్వర్యంలో సిఐలు నటేష్ గౌడ్, దామోదర్‌రెడ్డి, ఎస్సైలు శ్రీనివాస్, తోట మహేశ్, రహీంలతో పాటు మొత్తం 8 బృందాలు కరీంనగర్‌ను జల్లెడ పట్టాయి. సంఘటనా స్థలం నుంచి నాఖా చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, సుభాష్‌నగర్, బస్టాండ్, రాజీవ్‌చౌక్ తదితర ప్రాంతాలలో ఆటో అడ్డాలలో విచారించగా నిందితుడు ప్రయాణించిన ఆటో మంచిర్యాల చౌరస్తా సమీపంలోని ఒక ఆసుపత్రి వద్ద ఆగి వెళ్లినట్లుగా గమనించారు. నిందితుని ఆటోకి నంబర్ లేకపోవడంతో కేసు చేదన మరింత కష్టంగా మారింది.

**సీసీ కెమెరాల ఆధారంగా..**

సిసి కెమెరాల ఆధారంగా పోలీసులు ఓ పక్క టెక్నాలజీని వినియోగించుకుంటూ మరో పక్క బృందాలతో గాలించారు. ఆటో వెనకాల ఉన్న స్టిక్కర్ ఆధారంగా రాత్రి రెండు గంటల ప్రాంతంలో సుభాష్‌నగర్‌లోని ఓ ఇంటి ముందు ఆటో నిలిపినట్లు పోలీసులు గుర్తించారు. సదరు ఆటో కరీంనగర్‌లోని సుభాష్‌నగర్‌కి చెందిన శనిగరపు సంతోష్ (32) కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తూ అప్పుడప్పుడు ఆటో నడిపిస్తుండేవాడని తెలిసింది. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా ముందుగా అతడు తనకు ఏమీ తెలియదని పోలీసుల ముందు అమాయకంగా నటించాడు. పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించేసరికి నేరాన్ని అంగీకరించాడు. తన మిత్రుడు రాములు వద్ద దాచి ఎవరికైనా విక్రయించాలని అనుకున్నట్లు పోలీసులకు తెలిపారు. శిశువును తాను తమ మిత్రుడు ఖాజీపూర్‌కు చెందిన కొలమద్ది రాములు అనే అతని ఇంటి వద్ద ఉన్నట్లు తెలపడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. నిందితుల వద్ద ఆటోను, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును చేదించిన వన్‌టౌన్ సిఐ నటేష్, టూటౌన్ సిఐ దామోదర్‌రెడ్డి, వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్, రహీమ్ పాషా, మహేశ్, కానిస్టేబుల్ శ్రీనివాస్, లక్ష్మణ్, బషీర్ అహ్మద్, జ్ఞానేశ్వర్, మల్లయ్య, దేవేందర్, జి.రాజ్ కిరణ్, బద్రుద్దీన్, మనోహర్‌లను సిపి సత్యనారాయణ అభినందించారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ గీతాలాపన

**- పాల్గొన్న జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య, కలెక్టర్, ఎస్పీలు**

*కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:*



సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం విజయవంతం అయింది. జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య, కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌లు పాల్గొని జిల్లా ప్రజలను అభినందించారు. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా



ప్రకాశం స్టేడియంలో ఉదయం 11.30 గంటలకు అందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ద్వి సప్తాహంలో భాగంగా రెండు వారాల పాటు వజ్రోత్సవ కార్యక్రమాలు రోజుకొకటి చొప్పున చేపట్టి ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉద్యోగులు, జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటూ దిగ్విజయం చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోనేరు చిన్ని, కౌన్సిలర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భూ కబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలు

(మొదటి పేజీ తరువాయి..)

జాతీయ రహదారి మంజూరు తీసుకువస్తే మాజీ ఎంపీ వినోద్‌కుమార్, ఎంపీ బండి సంజయ్ అడ్డుపడుతున్నారని తెలిపారు. మానకొండూర్, హుజురాబాద్, కరీంనగర్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేలు అక్రమ ఇసుక రవాణలో, వారి హస్తం ఉందని అలాగే భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. మానకొండూర్‌లో అక్రమ ఇసుక రవాణాలో ప్రజాత్రినిధులతో పాటు మండల అధికారులు టిప్పర్లను ఏర్పరుచుకొని అక్రమ ఇసుక రవాణా చేస్తూ అక్రమంగా ఆదాయాన్ని పెంచుకుంటున్నారని తెలిపారు. వెలిచాల, ఖాదరగూడెం, చెంజర్ల గ్రామాల వైపుగా వెళ్తున్న జాతీయ రహదారిలో రోడ్డు వెడల్పులో భాగంగా భూ నిర్వాసితుల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని లేనియెడల వారి పక్షాన కాంగ్రేస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. పోలీసులు అధికార పార్టీకీ తొత్తులుగా మారవద్దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన ప్రభత్వ పార్టీ నేతలపై అధికారులకు తెలిపిన పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రేస్ ఎజెండ అన్నారు. అనంతరం పాదయాత్రలో భాగంగా గట్టుదుద్దెనపల్లి నుండి శంకరపట్నంకు పొన్నం ప్రభాకర్ బయలుదేరారు. అ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, బలూగ్రి వెంకట్, మేడిపల్లి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, రాష్ట్ర నాయకులు చలిగంటి సంపత్, పెంచాల రాజయ్య, గసికంటి సంపత్, గట్టు శ్రీధర్, మల్లికార్జున్, పాంద్రాల కనకరాజు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగణమనతో పులకించిన మణుగూరు

**- సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న ప్రభుత్వవిప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు16 :*



భారతస్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మణుగూరు మండలవాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రజలు ఎక్కడివారు అక్కడే నిలబడి జనగణమన గీతాన్ని ఆలపించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తై 76వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 11:30గంటలకు మణుగూరు మండల వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లెలు, పట్టణంలోని ప్రజలు ఒకేసమయంలో ఎక్కడివారు అక్కడే నిలబడి జాతీయగీతాన్ని ఆలపించారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన సామూహిక జాతీయగీతాలాపన కార్యక్రమంలో సుమారు 2వేల మంది విద్యార్థులతో పాటు పట్టణ ప్రజలు, పురప్రముఖులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత పెద్దఎత్తున తరలివచ్చి ఎక్కడివారు అక్కడే నిలబడి సామూహిక జాతీయ గీతాలాపన చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, మణుగూరు సీఐ ముత్యం రమేష్, ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఎస్సైలు పురుషోత్తం, రాజ్‌కుమార్, సర్పంచ్ బచ్చల భారతి, ప్రజాప్రతినిధులు, అన్నిపార్టీల నాయకులు, స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, అద్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.




# భావితరాలకు సముజ్వల భారత్‌ను అందిద్దాం

**- మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు16 :*

భావితరాలకు సముజ్వల భారత్‌ను అందిద్దామని మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల పిలుపులో భాగంగా సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశాలమేరకు స్వతంత్ర్యభారత్ వజ్రోత్సవాలను పురస్కరించుకొని భారత్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం ఈ నెల 8నుంచి 22వ తేదీ వరకు నిర్వహించబడే కార్యక్రమాలను మణుగూరు ఏరియాలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా వినూత్నంగా ఆలోచించి జాతీయభక్తిని, శక్తిని చాటేలా తెలంగాణ ప్రజలందరూ నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో అన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు ఫిజిరాల్డ్, డి.వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, డీజీఎంలు ఎస్.రమేష్, కె.వెంకట్రావ్, వెంగలరావు, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

*కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:*

జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు, వారి సేవలకు అరుదైన గౌరవం దక్కింది. జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌ల చేతుల మీదుగా అధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు. డీపీఆర్‌వో శ్రీనివాసరావు, అసిస్టెంట్ రాజేష్, డీఆర్‌డీవో కార్యాలయంలో పనిచేస్తున్న అడిషనల్ డీఆర్‌వో శ్రీలత, జిల్లా ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బానోత్ హరీష్‌లకు ఈ అవార్డులు అందాయి.

# వరదల సమయంలో తాహసీల్దార్ చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తింపు

## - ఉత్తమ తాహసీల్దార్‌గా బండి ప్రకాశ్‌కు అవార్డు

మంథని - ప్రభాతవార్త

గత నెల రోజుల క్రితం మంథని మండలంలో కురిసిన భారీవర్షాలు వరదల మూలంగా మండలంలోని అనేక గ్రామాలు వరదనీటిలో మునిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ పగలు రాత్రి తేడా లేకుండా స్థానికంగా ఉంటూ తన సిబ్బందితో స్వయంగా సహాయక చర్యలు చేపట్టుతు ఏలాంటి ప్రాణహాని జరుగకుండా చూసిన తాహసీల్దార్ సేవలను ప్రభుత్వం గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా ఆయన ఉత్తమ తాహసీల్దార్ అవార్డును అందుకున్నారు.



విపత్కర పరిస్థితుల్లో విధులను నిర్వర్తించటం కష్ట సాధ్య దమైనను వరదల సమయంలో తాహసీల్దార్ బండి ప్రకాశ్ ఒకవైపు బ్యారేజీలను సందర్శిస్తూ అక్కడ నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ దాని పరివాహక గ్రామాల ప్రజలను అ ప్రమత్తం చేయటంతో పాటు గ్రామాల్లో డప్పు చాటింపులు చేస్తూ మండలంలో వరదల మూలంగా ఏలాంటి ప్రాణనష్టం జరుగకుండా ఎక్కువ మొత్తంలో ఆస్తినష్టం జరుగకుండా చూసారు. ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ, పంచాయితీ అధికారులతో సమన్వయం చేస్తూ బాధితలకు అండగా నిలిచారు. కాగా ప్రభుత్వం కూడ బండి ప్రకాశ్ సేవలను గుర్తించి జిల్లాలో ఉత్తమ తాహసీల్దార్ అవార్డును స్వాతం త్ర్య దినోత్సవం సందర్బంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, జిల్లా కలెక్టర్ సంగీత సత్య నారయణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ బండి ప్రకాశ్ మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజల సహకారంతో అన్నిశాఖల అధికారుల సమన్వ యంతో తాము ప్రజలకు అండగా నిలిచామని తనకు స్వాతంత్ర్యదినోత్సవం సందర్బంగా పురస్కారం రావటం సంతోషకరంగా ఉందన్నారు.

# కేవికే,హార్టికల్చర్‌లో 8వేల మొక్కలు నాటేందుకు ప్రణళికలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి కృషి విజన కేంద్రం మరియు హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీల్లో త్వరలో 8వేల మొక్కలను నాటేందుకు ప్రణళికలు చేస్తున్నట్లు కోఆర్డినేటర్ డాక్టర్.అమనిగంటి శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని రత్నాపూర్ పరిధిలో గల కృషి విజన కేంద్రం మరియు హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీల్లో స్థానిక సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా, రత్నాపూర్ గ్రామా సయుక్త సహకారంతో మామిడి మొక్కల జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి నాటేందుకు ప్రణళికలు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మంగళవారం గ్రామా సర్పంచ్ పల్లె ప్రతిమతో మామిడి మొక్కను నాటించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాస్, వెంకన్న, వినోద్, కిరణ్, నవ్య, నరేషన, వినాయక్, అషా, స్రవంతి, తదితరులున్నారు.

# రేణుక ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి ప్రబాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన దుంపల జమున జీవన్ దంపతులు విరాళాన్ని అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ నిర్వ హకులకు 11,111/- రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్బంగా దాతలు మాట్లాడుతూ మన సాంస్కృతి సంప్రదాయాలను ఆచారించాలని అన్నారు. మరికొందరు దాతలు ముందుకువచ్చి ఆలయ నిర్మానానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గౌడ సంఘం నాయకులు పాల్గోన్నారు.

# నెహ్రు యువకేంద్రం ఆద్వర్యంలో స్వచ్చభారత్

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలో నెహ్రు యువ కేంద్రం నవతరం యూత్ వేల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆద్వర్యంలో స్వచ్చభారత్ నిర్వ హించారు. ఈసందర్బంగా నవతరం యూత్ వేల్ఫేర్ అద్యక్షులు అనుమండ్ల కోటేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను ఇంట్లో బయట వాడరాదని అన్నారు. చెత్తను బయట వేయకుండా చెత్త బుట్టలను ఉపయోగించాలని కోరారు. పట్టణ ప్రజలు స్వచ్చభారత్‌కి సహకరించాలని అన్నారు. ఈకార్యక్రమంలో తాడూరి శివకృష్ణ, చిలుకునూరి లివిన్‌కుమార్, గొలిపెల్లి మహేష్, గొవులకొండమహేష్, శివసాయి, అనుదీప్, బొడిగే శ్రీకాంత్, ప్రశాంత్, తదితరులు పాల్గోన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కరంకు ఎమ్మెల్యే క్యాంపు ముట్టడి

రామగిరి-ప్రభాతవార్త



సింగరేణిలో పని చేస్తున్నా కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 27న గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం ముట్టడిని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు మంగళవారం పిలుపునిచ్చారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో సమావేశమైనా సింగరేణి జేఏసీ నాయకులు ఆకుల వెంకన్న, ఈసంపల్లి రాజేందర్‌లు గత ఫిబ్రవరి9న జేఏసీ నాయకులతో జరిగిన చర్చలు అంగీకరించిన పలు డిమాడ్లను అమలు చేయ్యకుండా యాజమాన్యం కాలయాపాన చేయడం జరుగుతుందని, దీనిపై ఇపట్టికే సమ్మె నోటీసులు సైతం జేఏసీ తరుపున ఇవ్వడం జరిగిందని, అయినప్పట్టికి చర్చల్లో అంగీకరించిన డిమాండ్లను పరిష్కరిచక పోవడం జరుగుతుందని దీంతో జేఏసీ నిర్ణయం మేరకు కోల్ బెల్ట్ ఏరియాలోని ఎమ్మెల్యేల కార్యలయాల ముట్టడిలో భాగంగా గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయం ఈ నెల 27న ముట్టడిని చేయడం జరుగుతుందని, ఈ ముట్టడిలో గోదావరిఖని ఏరియాలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యాలో పాల్గోన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# సింగిల్ విండో ఛైర్మెన్ ఆద్వర్యంలో సామూహిక గీతాలాపన

కొడిమ్యాల ప్రభాతవార్త:

స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామూహిక జాతీయ గీతాలాపన నాచుపల్లి గ్రామంలో సింగిల్ విండో ఛైర్మెన్ రాజానర్సింగరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబటి లత తిరుమలేష్, సెక్రటరిశేఖర్, కారోబార్ చారి వార్డు సభ్యులు పారిశుద్య కార్మికులు అంగన్‌వాడి టీచర్స్, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు విఒఏలు టిఆర్ఎస్ మండల ఉపాధ్యాక్షులు రొడ్డ శరత్ కొండగట్టు డైరెక్టర్ బొడ్ల సతీష్, జిల్లా నాయకులు గాజుల నరేష్ గౌడ్,డైరెక్టర్ దేవయ్య మాజీ సర్పంచ్ పిట్టల మాదవి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సమిరిశెట్టి విమల సురేష్, టిఆర్ఎస్ నాయకులు గాజుల శ్రీనివాస్ గౌడ్, కిషోర్ దుర్గా ప్రసాద్, దశరథం మురళి వాసవి పాఠశాల సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

# విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:

సికింద్రాబాద్‌లో ఈ నెల 19న కొరివి క్రిష్ణస్వామి ముదిరాజ్ సేవా సమితి అద్యక్షులు పిట్ల నాగేష్ ముదిరాజ్ఆద్వర్యంలో ఆవిష్కరించనున్న కొరివి క్రిష్ణస్వామి ముదిరాజ్ విగ్రహ ఆవిష్కరణకు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను పాల్గోనాలని కెకెఎస్ చొప్పదండి ముదిరాజ్ ఇంచార్జీ రొడ్డవేణి సత్యం అహ్వానం పలికారు. ముదిరాజుల సేవ కోసం ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రొడ్డవేణి రాములు పాల్గోన్నారు.

# ఘనంగా భారత స్వాతంత్ర జాతీయ గీతాలాపన

ఎలిగేడు,ప్రభాతవార్త :



75వ స్వాతంత్ర వజ్రోవత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో విద్యార్థులు,యువకులు అంబేద్కర్, చౌరస్తాలో జాతీయ గీతాలాపన చేశారు. ఎందరో మహానుభావుల త్యాగఫలాలను స్మరించుకుంటూ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ జెండాలను చేత పట్టుకొని గీతాలాపన చేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక ఎంపీపీ తానుపర్తి స్రవంతి,ఎంపీడీవో శ్రీనివాసమూర్తి,తహసీల్దార్ నాగరాజమ్మ,ఎంపీఓ అనిల్‌రెడ్డి,డిప్యూటి తహసీల్దార్ రాముడు,వైద్యాధికారి నిస్సిక్రిస్టినా,సింగిల్ విండో చైర్మన్ గోపి విజయభాస్కర్‌రెడ్డి,సర్పంచులు బూర్ల సింధుజ,మాడ కొండల్‌రెడ్డి, వెంటేశ్వరరావు, గొల్లె కావేరి, తంగెళ్ల స్వప్న, ఐలయ్యయాదవ్, ప్రభావతి, చిలుముల సౌమ్య, విజేందర్‌రెడ్డి,ఏఎస్ఐ శ్రీనివాసరావు, ఐసిడిసి సూపర్వైజర్ సూర్యకళ, ఏపిఎం సుధాకర్,రెవెన్యూ సిబ్బంది ఉపసర్పంచి కె వెంకటే శ్వరావు, పంచాయతీ,కార్యదర్శి, ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

# గంటల ప్రాతిపదికన మల్యాల మోడల్ స్కూల్‌లో తెలుగు అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల పరిధిలోని మల్యాల మోడల్ స్కూల్ లో తెలుగు అధ్యాపక పోస్టుకు ఈ నెల 19న దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మల్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.సుజాత మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలుగు బోధించుటకు తెలుగు టీచర్ అవసరమని,ఎమ్ఎ (ఎంఎ) తెలుగు బీఈడీ పూర్తి చేసినవారు ఆగస్టు 19 వ తేదిన ఉదయం 10:30 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూతో పాటు డెమో క్లాస్‌కు హాజరు కావాలని కోరారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తనుపూర్తి బయోడేటాతో పాటు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికేట్లతో మల్యాల మోడల్ స్కూల్‌లో హాజరు కావాలని పత్రికా ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 8374120621 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# రామగిరిలో సామూహిక జాతీయ గీతాలపన

రామగిరి-ప్రభాతవార్త



75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆదేశాలో రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో సామూహిక జాతీయ గీతాలపనను ఆయా గ్రామా పంచాయితీల సర్పంచు ఆధ్వర్యంలో మంగళవారం చేశారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని పన్నూరులో అల్లం పద్మ, లొక్కకేసారంలో ఎండి. మంజూరు, కల్వచర్లలో గంట పద్మ, రత్నాపూర్‌లో పల్లె ప్రతిమ, నాగేపల్లిలో కొండవేన ఓదేలు యాదవ్, బేగంపేట్‌లో బుర్ర పద్మ, గాజుల ప్రశాంతి, మైదం కుమార్, పాశం ఓదేలు, తదితర గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో మైన్ సెంటర్లో మంగళవారం ఉదయం 11:30 నిమిషాలకు పాఠశాల విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆయా శాఖల అధికారులతో పాటు ప్రజలతో సామూహిక జాతీయ గీతాలపన చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఈ సామూహిక జాతీయ గీతాలపనలో తాహసీల్దార్ చల్లా ర్మామోహన్ రావు, ఎంపిఓడి రమేష్, మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, ఎంపిపి దేవక్క, జెడ్పిటీసీ శారధ, వైస్ ఎంపిపి శ్రీదేవి, తదితరులున్నారు.

## వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

### - మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ ప్రజలు వ్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ అన్నారు. ఈమేరకు పట్టణంలోని 9వ వార్డులో డెంగ్యు వ్యాది సోకి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇంటిని ఆయన కౌన్సిలర్ కొత్తూరి మహేష్‌తో సందర్శించి మాట్లాడారు. వర్షాకాలం వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నదని నీటి నిల్వలు ఉండకుండా తక్షణ చర్యలు చెపట్టాలని సూచించారు. ఈ సందర్బంగా చిల్ల వైద్యశాఖ నుండి మలేరియ సూపర్‌వైజర్ రామనాథం ఈ పరిసరాలను పర్యవేక్షించి పేరేత్రం స్పెస్ యాంటీ లవేరల్ ఆపరేషన్‌ను స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్ వైజర్ ప్రసాద్, మున్సిపల్ జూనియర్‌అసిస్టెంట్ అంజయ్య, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గోన్నారు.

## మంగళ్లపల్లిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మంగళ్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల లావణ్యకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేసినట్లు టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య తెలిపారు.సీఎం కేసీఆర్ సహాయక నిధి నుంచి రూ.1.25 వేల చెక్కును అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నిధులు మంజూరుకు కృషి చేసిన నాయకులకు లావణ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్,నాయకులు శ్రీధర్, వినోద తదితరులు ఉన్నారు.

## పాడిపరిశ్రమ అభివృద్ధికి సహాకారం సంఘం ద్వార రుణాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



పాడిపరిశ్రమ అభివృద్ధికి సహాకార సంఘాలద్వార రైతులకు రుణాలు అందిస్తున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంథని వ్యవసాయ సహాకార సంఘం ద్వారర మండలంలోని గాజులపల్లి గ్రామానికి చెందిన అక్కల సమ్మయ్యకు డైరీ లోన్ కింద రూ.2లక్షల చెక్కును అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాడిపశువుల పెంపకం ద్వార జీవనోపాధి పొందటానికి ఇట్టి రుణాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సహాకార సంఘం ద్వార అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డైకర్టర్ కొత్త శ్రీనివాస్, సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపలి ్ల మండల కేంద్రంలో భార్యను హత్య చేసిన సంఘటనలో భర్తను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కొండ జ్యోతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించినా ఆరోగ్యం బాగుపడకపోవడంతో తనకు భారంగా మారిందని భావించిన భర్త రామాంజనేయులు ఈ నెల 1వ తేదీన ఆమె గొంతుకోసి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. ఈ మేరకు తంగళపల్లి శివారులో మంగళవారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:



స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన మహనీయుల త్యాగాలు మరువలేనివని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలపనలో పాల్గోని మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ అన్ని రాష్ట్రాల కంటే అభివృద్ధిలో ముందుందని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకుని నేటితరం ముందుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అద్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మమల్లారెడ్డి, మండల తహసీల్దార్ అంబటి రజిత, సిఐ గోపతి రవీందర్, ఎస్సై ఉపేంద్రచారి, మున్సిపల్ కమీషనర్ శాంతి కుమార్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐ అరుణ్‌కుమార్, కొండగట్టు ఆలయ కమిటి డైరెక్టర్ గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పలువురునాయకులు కౌన్సిలర్లు పాల్గోన్నారు.

## మంథనిలో ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన

మంథని - ప్రభాతవార్త



స్వాతంత్ర య దినోత్సవ వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం మంథని పట్టణంలో మంగళవారం విజయవంతమైంది. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో మంథని తాహసీల్దార్, మంథని సిఐ సతీష్, ఎంపిడివో రమేశ్, మంథని జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాసస్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్లు వికె రవి, గర్రెపల్లి సత్యనారాయణ, నక్క నాగేంద్ర శంకర్‌తో పాటు అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వరకర్లు, వివిధ పాఠశాలల విద్యార్థులు, వివిధ శాఖ అధికారులు పాల్గొని సామూహిక జాతీయగీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్ల శిబిరం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కొండాపూర్, మన్నెగూడెం , బీమారం, గోవిందారం, పొరుమల్ల, కట్లకుంటలతో పాటూ పలు గ్రామాలకు చెందిన 2వందల మంది వృద్ధులు పరీక్షలు చేయించుకోగా అందులో 150మందికి మోతే బిందు ఆపరేషన్లు అవసరమని నిర్దారించడ ం జరిగింది. అనంతరం ఉచితంగా ఆపరేషన్ ఉచిత ప్రయాణం, భోజన వసతి ఏర్పాటు చేయడానికి నిర్ధారించినట్లు తెలిపారు.

## వేలాది మందితో సామూహిక గీతాలాపన

### - గీతాలాపనలో పాల్గొన్న ప్రముఖులు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో స్వాతంత్ర య వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో వేలాది మందితో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. రాజన్న ఆలయ ప్రధాన ద్వారం ముందు నుండి తిప్పాపూర్ బస్టాండ్ దాదాపు రెండు నుంచి మూడు కిలోమీటర్ల వరకు వేలాది మంది యువతీ యువకులు వ్యాపారస్తులు రాజకీయ నాయకులు పోలీసులు అన్ని శాఖల సిబ్బంది జెండాలు పట్టుకొని జాతీయ గీతం పాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది శ్రీనివాస్ తిప్పాపూర్ బస్టాండ్‌లో సామూహిక గీతాలాపనలో పాల్గొని జాతీయ గీతం పాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాజన్న ఆలయం ముందు జెండా చేతబట్టి సామూహిక గీతాలాపనలో పాల్గొన్నారు. దేశభక్తి భావంతో క్రమశిక్షణతో నిర్వహించిన సామూహిక గీతాలాపనలో పాల్గొన్న ప్రతిఒక్కరికి పట్టణ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంథనికి చేరిన నూతన పాఠ్యపుస్తకాలు

మంథని రూరల్- ప్రభాతవార్త



ఇటీవలి భారీ వర్షాలు వరదల కారణంగా మంథనిలోని విద్యాశాఖ ఆధీనంలో ఉన్న విద్యార్థుల పాఠ్య పుస్తకాలు తడిసిపోవటంతో అవి ఉప యోగించే పరిస్థితి లేకపోవటంతో వాటిని తిరిగి వెనక్కి పంపించగా నేడు మంగళవారం నూతన పాఠ్యపుస్తకాలు మంథని మండల విద్యాశాఖకు చేరినట్లు ఎంఇవో దాసరి లక్ష్మి తెలిపారు. గతంలో మంథనికి వచ్చిన పాఠ్యపుస్తకాలు వరదల మూలంగా తడిసిపోవటంతో తాహసీల్దార్ బండి ప్రకాశ్ పంచనామ చేయగా వాటిని తిరిగి వెనక్కి పంపించినట్లు ఆమె తెలిపారు. కాగా పంచనామ రిపోర్టు ఆధారంగా తిరిగి మండలానికి పాఠ్య పుస్తకాలు పంపిణీ అయ్యాయని ఆమె తెలిపారు. కాగా తిరిగి పాఠ్య పుస్తకాలు మంథని విద్యాశాఖకు రావటానికి సహాకరించిన తాహసీల్దార్ బండి ప్రకాశ్‌కు ఎంఇవో కృతజ్ఞతలు తెలిపారు. కాగా మండలంలోని ప్రధానోపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను సకాలంలో తీసుకెళ్లాలని ఆమె కోరారు.

## ప్రతి ఒక్కరి ఆసరా పెన్షన్‌లు ఇవ్వాలి

కథలాపూర్, ప్రభాతవార్త



57ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్‌లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ ఆది శ్రీనివాస్ అన్నారు. కథలాపూర్ మండలంలో మంగళవారం పర్యటించి, గంబీర్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడు హామి ఇచ్చినట్లు ప్రస్తుతం 57ఏండ్లు ఉన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్‌లు ఇవ్వాలని, రైతులకు ఒక లక్ష పంట రుణం చేస్తామని, ఇప్పటి వరకు అమలు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. వర్షకాలం ప్రజలు విషజ్వరాల బారిన పడే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామ పంచాయితీకి ప్రత్యేక నిధులు కేటాయించి సానిటేషన్ చేయించి ప్రజలను అనారోగ్యం బారిన పడకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్, శ్రీనివాస్, రాములు, లక్ష్మీరాజం, గంగిరెడ్డి, కృష్ణమ చరిప్రేమ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## శిరీష హాస్పిటల్‌లో భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు

### - ఘనంగా జాతీయ గీతాలాపన

తంగళపల్లి, ప్రభాతవార్త :

భారత స్వతంత్ర వజ్రోత్సవాలలో భాంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని శిరీష హాస్పిటల్‌లో ఉదయం 11.30ని.లకు సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లీల శిరీష చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశం కోసం పోరాడి, స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహనీయులను, వారి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. ప్రతిఒక్కరూ దేశభక్తిని అలవరుచుకుని ముందుకు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల డాక్టర్ హేమలత, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రజాకార్ల పాలన నడుస్తుంది



**మంథని - ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ఆధ్వర్యంలో రజాకార్ల పాలన సాగతుందని ఈ పాలనలో ప్రజలు అన్నివిధాలుగా కష్టాలు పడుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునిల్‌రెడ్డి పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రలో టిఆర్ఎస్ గుండాలు రాళ్లతో దాడిచేయటాన్ని ఖండిస్తూ నిరసనగా మంగళ వారం మంథనిలో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్రను అడు కోవటానికి టిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు కుటిల యత్నాలుచేస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి అడ్డుకోవటానికి ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినను వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం రావటం ఖాయ మన్నారు. టిఆర్ఎస్ నిరంకు వైఖరిని అందరు ఖండించాలన్నారు. ప్రజా సంగ్రామ యాత్రపైన దాడిచేసిన టిఆర్ఎస్ నాయకులపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు వేల్పుల రాజు, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి బోయిని నారాయణ, పట ్టణ అద్యక్షుడు ఎడ్ల సదాశివ్, కార్యదర్శి సబ్బని సంతోష్, నాంపల్లి రమేష్, రాపర్లి సంతోష్, పోతరవేన క్రాంతికుమార్, భోగోజు శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాదయాత్రకు విశేష స్పందన

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

కరీంనగర్ మాజీ ఎంపి, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించిన ఎంపిల ఫోరం మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ చేపట్టిన పాదయాత్రకు విశేష స్పందన ఉందని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు లభించాయని కాంగ్రెస్ పార్టీ జాతీయ సెక్రటరీ రోహిత్ చౌదరి అన్నారు. మంగళవారం కరీంనగర్ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేపట్టిన పాదయాత్ర శంకరపట్నం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు మహిళలు తాడికల్ శివారులో పొన్నంకు ఘన స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మి ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం తాను చేపట్టిన పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా కరీంనగర్ నియోజక వర్గంలో అన్ని గ్రామాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు అభిమానులు కృషి చేయడంతో ప్రజలు ఆదరిస్తున్నారని, ఈ పాదయాత్రకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏఐసిసి సెక్రటరీ రోహిత్ చౌదరి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రజల కోసం ఇస్తే రాష్ట్ర అభివృద్ధి చేయకుండా కేసీఆర్ కుటుంబాలే ఉద్యో గాలు సాధించాయని, రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తు న్నదని, రాష్ట్రం వస్తే నీళ్ళు, నిధులు, నియామకాలు వస్తాయని అనుకున్నాం కానీ నియంత పాలన కొనసాగిస్తున్నాడని ఆరోపిం చారు. మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి గడప తట్టి ఓటు అభ్యర్థించి కాంగ్రెస్ పార్టీకి ఓటువేయాలని అభ్యర్థిస్తామని అన్నారు. రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేశారని, రాజీనామా చేసి ప్రజలపైఓట్ల భారాన్ని పెంచారని, దీనికి అండగా బిజెపి ఉంటుందని అన్నారు. పాదయాత్ర



విశేషంగా ఉందని ముఖ్యఅతిధులుగా హాజరైన రోహిత్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి ఇతర నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్, రైతు సెల్ రాష్ట్ర హెబ్‌బి ఉమ్మడి జిల్లాల నాయకులు, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు నియోజకవర్గాల ఇంచార్జీలు, జిల్లా, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగుండం బల్దియాలో ముదురుతున్న విబేధాలు ?

## రామగుండం బల్దియాలో ముదురుతున్న విబేధాలు ?

### - అజెండా పంపిణీ చేశాక రచ్చైన సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**





రామగుండం నగర పాలక సంస్థలో రాజకీయాలు ముదిరి పాకాన పడుతున్నాయి. రామగుండం కార్పొరేషన్‌లో ఇంతకాలం అంతర్గతంగా ఉన్న విబేధాలు ఇక ముదిరినట్లు కనిపిస్తుంది. రామగుండం కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం అర్ధాంతరంగా రద్దు కావడం దీనికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఈ నెల 17వ తేదీన బుధవారం నాడు 7వ సర్వసభ్య సమావేశం నిర్ణయించి ఇందుకు గాను 218 పేజీల అజెండాను ముద్రించి కార్పొరేటర్లకు సైతం పంపిణీ చేసిన తరువాత హటాత్తుగా రద్దయ్యిందంటే రాజకీయ వ్యవహారం మామూలుగా లేదన్నది అర్థం చేసుకోవచ్చు. ప్రజాప్రతినిధుల మధ్య చెలరేగినట్లు వస్తున్న వార్తలు ఇంత కాలంగా గోప్యంగా ఉన్నప్పటికీ ఇక బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తుంది. ఇక ఒక 218 పేజీల అజెండాను తయారు చేసి అనేక ఉపయోగకరమైన వస్తువుల కొనుగోలుకు రూపొందించిన అజెండాను తొలుత ఎమ్మెల్యే అంగీకరించినప్పటికీ తరువాత మళ్లీ ఏం కల వచ్చిందో హటాత్తుగా రద్దు చేసి వాయిదా వేయాలని నగర కమీషనర్‌కు ఎమ్మెల్యే చెప్పినట్లు తెలుస్తోంది. మేయర్ వారం పది రోజులుగా అజెండాను రూపొందించి ఇంజనీర్లతో, అది కారులతో చర్చించి రూపొందించిన మేయర్ తేదీని ఖరారు చేసి కార్పొరేటర్లందరికీ పంపించాక ఈ పరిణామం జరగడాన్ని మున్సిపల్ అధి కారులు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా పరిగ ణిస్తున్నారు. ఏదైనా ఉంటే అజెండా తయారు కాకముందే చేయాలని భావిస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే మేయర్‌ను కాకుండా డిప్యూటీ మేయర్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కార్యాలయంలో పలువురు చర్చించుకుంటున్నారు. డిప్యూటీ మేయర్‌కు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల మేయర్ నరాజుగా ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఈ డబ్బుల విషయంలోనే కాకుండా కార్యా లయంలో జరిగిన మరో విషయంలో కూడా డిప్యూటీ మేయర్‌తోనే వ్యవహారాలు నడిపించడం ప్రతిపక్ష, విపక్ష కార్పొరేటర్లు సైతం ఎమ్మెల్యే వైఖరిని ఖండిస్తున్నారు. అయితే ఈ విషయంలో పట్టణ ప్రజలందరికీ కూడా అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష మేయర్‌కు ఉన్నట్లు తెలిపారని సదరు కార్పొరేటర్లకు స్పష్టం చేశారు. ఏది ఏమైనా ముదురుతున్న విబేధాలను సమిసిపోయే విధంగా అందరూ సమన్వయంతో మెలగాలని మరికొంత మంది సీనియర్ కార్పొరేటర్లు కోరుతున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో సామూహిక జాతీయ గీతాలాపన

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

స్వతంత్ర భారత వజ్రోత్స వాల్లో భాగంగా మంగళవారం జిఎం కార్యాలయం ఆవరణలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా అఫీషియేటింగ్ జిఎం ఎస్.సాంబయ్య ముఖ్య అతిథిగా హాజరై జిఎం ఆఫీస్ ఉద్యోగులతో కలిసి జనగణమన గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఏరియా రక్షణాధికారి జిఎల్.ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం పర్స నల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, పిఎం అనిల్ కుమార్, పర్యావరణాధికారి రాజిరెడ్డి, ఏరియా సర్వే అధికారి బివివి ప్రసాద్ రావు, డిప్యూటీ పర్స నల్ మెనేజర్ చంద్రమౌళి, మెనేజర్ ఐటి సుబ్రహ్మణ్యం, సీనియర్ పర్స నల్ అధికారి వేణుగోపాల్, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:**





పేదపిల్లల చదువు, బాలబాలికల సంరక్షణకై శ్రీ సేవామార్గ్ ఆద్వర్యంలో బ్యాక్ టు స్కూల్ బకెట్ చాలెంజ్‌లో భాగంగా ఈ యేడాది ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విధ్యార్థులకు, మురికి వాడల్లోని పిల్లలకు స్టడీ మెటీరియల్, నోట్‌పుస్తకాలను అందించారు. మంగళవారం బొమ్మకల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షురాలు మునిపల్లి ఫణిత, సభ్యులు పట్టం రమ, ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఉపాధ్యాయులు సాగి గీత, శ్రీనివాస్, విధ్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్స వ వేడుకల్లో భాగంగా శంకరపట్నం మండలం మొలంగూర్ ఖిల్లా వద్ద జాతీయ గీతాలాపన కార్యక్రమం గ్రామ సర్పంచ్ మోరె అనూష శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరై సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉమ్మెంతల సరోజన, వైస్ ఎంపిపి పులికోట రమేష్, మొలంగూర్ ఎంపిటిసి ఎస్‌కె మోయిన్, సర్పంచులు కొండ్ర రాజయ్య, భద్రయ్య, ఎంపిడివో జయశ్రీ, మొలంగూర్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ సంధ్య, హుజురాబాద్ రూరల్ సిఐ జనార్ధన్, ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక జాతీయగీతాలాపన

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**



సిరిసిల్ల పట్టణంలో ఘనంగా సామూహిక జాతీయగీతాలాపన నిర్వహించారు. మంగళవారం స్వాతంత్ర్య వజ్రోత్స వంలో భాగంగా అన్ని వార్డులలో ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయలలో సామూహిక జాతీయగీతలపాన నిర్వహించారు. రోడ్డులపై పాదచారులు, వాహనదారులు, బస్టాండ్, షాపులు, పాఠశాలలో, కాలేజిలలో విద్యార్థులు, ప్రజలందరు సచ్ఛందంగా జాతీయ గీతలాపానలో పాల్గొన్నారు. 3వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అద్వర్యంలో విద్యానగర్ చౌరస్తాలో సామూహిక జాతీయగీతాలపాన నిర్వహించారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



మండలంలోని బామ్లానాయక్ తండా, రాజీవ్ తండాలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వతంత్ర భారత వజ్రోత్స వాల్లో భాగంగా విద్యార్థులకు గ్రామ యువజన సంఘం నాయకుడు నోట్ బుక్కులు, స్కూల్ బ్యాగులను అందజేశారు. 20 మంది విద్యార్థులకు యువజన సంఘం సభ్యులు బ్యాగులతోపాటు నోట్‌బుక్కులు, పలకలు, ఇతర సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో బదావత్ అంజి, ఉప సర్పంచ్ బదావత్ జ్యోతి శంకర్, బదావత్ సమ్మయ్య, అనిల్, మోహన్, రాజేష్, శివ, సురేష్, దేవ, నగేష్, రమేష్ సంతోష్ తదితరులున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బేతి రెడ్డి రాజిరెడ్డి, రామక్రిష్ణ యువకులను అభినందించారు.

# సిఎంపిఎఫ్ రీజనల్ ఆఫీస్ తరలింపు ప్రతిపాదన తిరస్కరణ

**- ఫలించిన సింగరేణి యాజమాన్యం ప్రయత్నాలు**
**- టన్ను బొగ్గుపై మరో 5 రూపాయలు జమా చేసేందుకు తీర్మాణం**
**- సింగరేణి డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్స్, పిఅండ్‌పి ఎన్.బలరాం వెల్లడి**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖనిలోని సిఎంపిఎఫ్ రీజనల్ కార్యాలయంను హైదరాబాద్‌కు తరలించాలన్న ప్రతిపాదన తిరస్కరించబడింది. ఈ మేరకు ఈ విషయాన్ని సింగరేణి డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్స్, పిఅండ్‌పి ఎన్.బలరాం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. మంగళవారం మహారాష్ట్రలోని నాగ్ పూర్‌లో బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిల్ కుమార్ జైన్ అధ్యక్షతన జరిగిన బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశంలో అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు, సిఎంపిఎఫ్ బోర్డు ట్రస్టీలు సిఎంపిఎఫ్ ఆఫీస్ తరలించాలన్న ప్రతిపాదనను తిరస్కరించినట్లు, దీంతో యాజమాన్యం ప్రయత్నాలు ఫలించాయని డైరెక్టర్ వివరించారు. వేలాది మంది సింగరేణీయులకు అందు బాటులో ఉన్న ఈ కార్యాలయాన్ని హైదరాబాద్‌కు తరలించా లంటూ ట్రస్టీల సమావేశంలో అజెండా అంశంగా పొందుపరచగా, దీనిపై తక్షణమే స్పందించిన సింగరేణి సంస్థ సిఅండ్‌ఎండి ఎన్.శ్రీధర్ బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శికి లేఖ రాశారని, పెద్దపల్లి, మంచిర్యాల, కొమురం భీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని బొగ్గు గనుల్లో పని చ ఏస్తున్న 35వేల మంది ఉద్యోగులు, ఇక్కడే స్థిరపడిన సుమారు 50వేల మంది విశ్రాంత ఉద్యోగులకు అందుబాటులో ఉన్న సిఎంపిఎఫ్ ఆఫీస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించ వద్దని విజ్ఞప్తి చేశారని, ఈ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరగా, సింగరేణి కార్మిక సంఘాలు కూడా ఈ కార్యాలయాన్ని గోదావరిఖనిలోనే కొనసాగించాలని కోరాయని, వెంటనే సమావేశంలో తమ తరుపున తరలింపు వల్ల వచ్చే ఇబ్బందులను ట్రస్టీలకు కూలంకషంగా వివరించామని, ట్రస్టీల ఏకగ్రీవంగా అంగీకరించిన ఈ ప్రతిపాదన బొగ్గు మంత్రిత్వ శాఖ ఆమోదానికి పంపాల్సి ఉంటుందని, అనంతరం ఇది అమలులోకి వస్తుందని తెలిపారు. ట్రస్టీల సమావేశంలో కోల్ ఇండియా చైర్మన్ ప్రమోద్ అగర్వాల్, బొగ్గు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి నిరూపమా కొట్రూ, కోల్ ఇండియా డైరెక్టర్ పర్సనల్ వినయ్ రంజన్ మిత్రా, డబ్ల్యూసిఎల్ డైరెక్టర్ సంజీవ్ కుమార్, డబ్ల్యూసిఎల్ జిఎం పర్సనల్ నరేంద్ర కుమార్, కోల్ ఇండియా అనుబంధ సంస్థల డైరెక్టర్లు, సింగరేణి జిఎం పర్సనల్ ఆనంద రావు, సిఎంపిఎఫ్ కమీషనర్ విజయ్ కుమార్ మిశ్రా, తదితరులున్నట్లు తెలిపారు.

## మారుమ్రోగిన రామగుండం పారిశ్రామిక ప్రాంతం

**- ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం సామూహిక జాతీయ గీతాలాపనతో మంగళవారం మారుమ్రోగింది. రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్ కల్యాణ్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన సామూహిక గీతాలాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై గీతాలాపన చేయించార ఉ. ముందుగా కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, ఎసిపి గిరి ప్రసాద్, కార్పొరేటర్లు, నాయకులున్నారు. అదేవిధంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన గీతాలాపన కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, కమీషనర్ సుమన్ రావు, డిప్యూటీ కమీషనర్ నారాయణ రావు పాల్గొని గీతాలాపన చేయించారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్ట్‌లో సిజిఎం సునీల్ కుమార్ గీతాలాపన చేయించారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఇన్‌ఛార్జి జిఎం కెవి రావు ముఖ్య అతిథిగా హాజరై గీతాలాపన చేయించారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో జిఎం ప్రాజెక్ట్ ఇన్‌చార్జి సుధీర్ కుమార్ జా సామూహిక గీతాలాపన చేయించారు. ఎన్టీపీసీ గేట్ నెంబర్ 2 వద్ద పోలీసులు, ఎన్టీపీసీ అధికారులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. రమేష్ నగర్ చౌరస్తాలో వాసవ్య విద్యాలయం ప్రిన్సిపాల్ బండి చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు హాజరై గీతాలాపన చేయించారు. 48వ డివిజన్‌లో కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ సామూహిక జాతీయ గీతాలపన చేయించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక వ్యాధుల వైద్య శిబిరం

*ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :*



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసిక వ్యాధులకు సంబంధించిన వైద్య శిబిరాన్ని డా.వనజ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఇట్టి శిబిరంలో మండలంలోని 21మంది మానసిక వ్యాధితో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కే ంద్రంలో మూడవ మంగళవారం ఇట్టి శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా ఇట్టి శిబిరంలో డా.అరుణ్‌కుమార్ మానసిక వ్యాధుల నిపుణులు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, వెంకటేశం, ఉదయ్, ప్రసాద్, రాజేంధర్, ఉషా, నరేష్, లక్ష్మణ్, సలిమున్నిసా, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌పై టిఆర్ఎస్ నాయకులు దాడికి పాల్పడటం అప్రజాస్వామికం

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



బండి సంజయ్ తలపెట్టిన ప్రజా సంగ్రామయాత్రలో భాగంగా ఈనెల 15న టిఆర్ఎస్ నాయకులు గుండాలుగా వ్యవహరించి బిజెపి కార్యకర్తల మీద రాళ్ళతో దాడికి పాల్పడటం అప్రజాస్వామికమని ఇట్టి దాడిని నిరసిస్తూ పట్టణంలోని డిపో వద్ద బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై టిఆర్ఎస్ నాయకులు దాడికి పాల్పడడం సరికాదని ఇట్టి దాడితో బిజెపి కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్.వెంకట్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, నాయకులు మద్దెల లావణ్య, సౌజన్య, బొడ్ల నరేష్,సుంకెటి విజయ్, రమేష్‌యాదవ్, ఆర్మూర్ రంజిత్, కలికోట శ్రీకాంత్, కుడుకుల రఘు, కొల్లెం శ్రీనివాస్, సదాశివం, సత్యనారాయణ, బండారి రమేష్, లింగేశ్వర్‌కుమార్, ఎదులాపూరం, గౌతమ్, ఆనంద్, పాంపట్టి ఆనంద్, దేవరాజం, శివ, ఆజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న జరిగే బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలి

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*



ఈనెల 18న కోరుట్లలో జరగబోయే బిజెపి బహిరంగ సభకు సంబంధించిన సమావేశం బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని నరేంధర్‌రెడ్డి గార్డెన్స్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈనెల 18న జరగబోయే సభను విజయవంతం చేయాలని ప్రతి బిజెపి నాయకుడు, కార్యకర్త తమ బూత్‌ల నుండి ఎక్కువ సంఖ్యలో సభకు తరలివచ్చేలా కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, జెఎన్.వెంకట్, దొనికెల నవీన్, పుల్ల సౌజన్య, మద్దెల లావణ్య, బండారి రమేష్, బొడ్ల నాగేష్, పాంపట్టి ఆనంద్, గంగానర్సయ్య, సదాశివం, సత్యనారాయణ, దేవరాజం, అనిల్‌గౌడ్, రాజయ్య, సుంకెటి విజయ్, బొడ్ల నరేష్, రమేష్‌యాదవ్, ఆర్మూర్ రంజిత్, శ్రీకాంత్, రఘు, విజయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ ప్రోటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలి

*మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :*



నల్గొండ జిల్లాలో విజయరెడ్డి అనే న్యాయవాదిని దుండగులు హత్య చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ మెట్‌పల్లి కోర్టు ఆవరణలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్లకు ఏ విధంగా అయితే రక్షణ చట్టం అమలు చేశారో అలాగే న్యాయవాదులకు ప్రోటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెల్మల రాంబాబు, న్యాయవాదులు వెంకటనర్సయ్య, వెంకటస్వామి, భూమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ముదిరాజ్ సంఘ సభ్యులు

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముదిరాజ్ సంఘం కరీంనగర్ జిల్లా ఉమ్మడి అధ్యక్షుడు జికూరి శ్రీహరి ఆధ్వర్యంలో పట్టణ ముదిరాజ్ సంఘ సభ్యులు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుని కలిసి హైదరాబాద్ తొలి మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు ఈనెల 19న జుబ్లి బస్టాండ్‌కు రావాల్సిందిగా మంగళవారం

రావాల్సిందిగా ఆహ్వానించారు. ఇందుకు ఎమ్మెల్యే విగ్రహావిష్కరణకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు డా.రాణవేని సత్యనారాయణ, కౌన్సిలర్ జక్కని బాబు, సర్పంచ్ అంజయ్య, మడవేణి భూమయ్య, తోకల సత్యనారాయణ, లక్ష్మణ్, శ్రీధర్, శ్రీనివాస్,పాల్గొన్నారు.

## ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులు మిన్న

*జగిత్యాల బ్యూరో ,ప్రభాతవార్త :*

శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి వారి ఆద్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన కట్ల గంగమణి కీశె గంగారాం గార్ల పుత్రిక ప్రసన్న గ్రామం రాయికల్ వారి వివాహ సందర్భంగా 10000 రూ పద్మశాలి సేవాసంఘం అద్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,పద్మశాలి సేవాసంఘం ప్రధాన కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమార్,సేవా సమితి సలహా సభ్యులు ఒడ్డపల్లి రాజనర్సయ్య చేతుల మీదుగా ఆర్ధిక సహాయం చేయడం జరిగింది.గీతా సిల్క్ కస్తూరి శశిధర్ పెళ్లి పట్టుచీర అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కాండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి అద్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు,మానాపూరి శ్రీనివాస్,వేముల శంకర్,మల్లేషం,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడిగా ఐలయ్య యాదవ్

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన గుండేటి ఐలయ్య యాదవ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మంగళవారం 33 జిల్లాలకు అధ్యక్షులను నియమించారు. అందులో పెద్దపల్లి జిల్లాకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా తన నియమాకానికి కృషి చేసిన పెద్దపల్లి జిల్లా ఉద్యమకారులకు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు లక్ష్యంగా పనిచేస్తానని వారు తెలిపారు.

# అలుగునూర్‌లో సాముహిక జాతీయ గీతాలపన

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ (8వ డివిజన్) ప్రధాన కూడలి చౌరస్తాలో మంగళవారం 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా సాముహిక జాతీయ గీతాలపనను స్థానిక ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్, పోలీస్ శాఖ, స్థానిక ప్రజాప్రతినిధులు కార్పొరేటర్ చల్ల శారదరవీందర్, సింగిల్‌విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డిల ఆధ్వర్యంలో అల్గునూర్ చౌరస్తాలో జాతీయతా భావంతో వేల మంది గొంతుకలతో సాముహిక గీతాలపన ఆలపిండంతో చౌరస్తా పరిసరాలు, వాడ, ఊరు ఒక్కసారిగా మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థిని విద్యార్థులు పరేడ్ నిర్వహించి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతులమీదుగా త్రివర్ణ పతాక రంగుల బెలూన్లను పైకి ఎగురవేసి సరిగా 11:30 నిమిషాలకు జాతీయ జెండాకు వందనంతో సాముహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ముఖ్య అతిథిదులుగా మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్, అడిషనల్ డీసీపీ(అడ్మిన్)చంద్రమోహన్, రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు లు పాల్గొనగా. ఈ కార్యక్రమంలో సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై ప్రమోద్‌రెడ్డి, ఇప్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఇనుకొండ జితేందర్‌రెడ్డి, కార్పొరేటర్ చల్ల శారదరవీందర్, సింగిల్‌విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, ఎక్సైజ్ శాఖ సీఐ ఇంద్రప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు పాశం అశోక్‌రెడ్డి, నాయిని వెంకటరెడ్డి, దుండ్రా రాజయ్య, పొన్నం అనిల్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, పాల్గొన్నారు.





# లారీ ఓనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

### మంత్రి గంగుల, వినోద్‌కుమార్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

లారీ ఓనర్లు, డ్రైవర్లు, క్లీనర్ల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తానని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ హామీ ఇచ్చారు. పట్టణ లారీ అసోసియేషన్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవంలో మాట్లాడారు. గతంలో లారీలకు గిరాకీ లేక అప్పుల పాలై లారీలు అమ్ముకునే పరిస్థితులు ఉండేవని, కాళేశ్వరం ప్రాజెక్టు రాకతో భూమికి బరువయ్యే వంట పండి లారీలకు రెట్టింపు డిమాండ్ వచ్చిందన్నారు. లారీ ఓనర్ల అసోసియేషన్‌కు ప్రభుత్వ పరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని తెలిపారు. లారీల పార్కింగ్ కోసం స్థలం లేక రోడ్లపై పార్కింగ్ చేయ డంతో ప్రమా దాలు జరిగి ఇబ్బం దులు తలెత్తుతు న్నాయన్నారు. లారీ ఓనర్ల విజ్ఞప్తి మేరకు 3 ఎకరాల పార్కింగ్ స్థలాన్ని కేటాయించా మన్నారు. పెరిగిన టాక్స్‌లపై మంత్రి అజయ్ కుమార్ వద్దకు వెళ్లి సమస్య పరిష్క రానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిని పల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఒక్కో సమస్యను పరిష్క రిస్తూ ముందుకు సాగుతు న్నామన్నారు. నగరంలోకి లారీల అనుమతిపై ఆలోచన చేస్తామ న్నారు. లారీ ఓనర్లు పడుతున్న ఇబ్బందులతో పాటు టాక్స్‌లు, ఇతరత్రా సమస్యలపై సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తా మన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది రమేశ్, ప్రధాన కార్యదర్శి షేక్ రహీమొద్దీన్, ఉపాధ్యక్షులుగా ఖాజా మొహినొద్దీన్, మనోహర్ యాదవ్, సింగిడి రామకృష్ణారెడ్డి ఎన్నిక య్యారు. కోశాధికారిగా సయ్యద్ మిన్హాజుద్దీన్, సహాయ కార్యదర్శిగా కమటం కనుకరాజు, షేక్ సాజిద్ పాష, అలీలునున్నారు.



# న్యాయం జరిగే వరకు సమ్మె విరమించం

### 23 వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె

### గంగుల, వినోద్‌లతో పాటు అంబేద్కర్‌కు వినతి

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు వీఆర్ఏలకు పేస్కేలు, వారసులకు ఉద్యోగాలు, పదోన్నతుల జీవో విడుదల చేయాలని కోరుతూ వీఆర్ఏల జేఏసీ జిల్లాశాఖల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మంగళవారం వీఆర్ఏలకు సీఎం ఇచ్చిన న్యాయమైన ప్రకటనల జీవోలు విడుదల చేయాలని కోరుతూ వీఆర్ఏ జేఏసీ జిల్లా చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టి రవిల ఆధ్వర్యంలో రాష్ట్ర బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్‌లకు వినతి పత్రం సమర్పించారు.. అనంతరం గంగాధర ఎక్స్‌రోడ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. గంగాధర తహసీల్దార్, కరీంనగర్ తహసీల్దార్లకు జిల్లా సంఘం బాధ్యులు వినపతి పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన హామీలను నెరవేర్చే వరకు సమ్మె విరమించబోమన్నారు. జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ కిన్నెర కొమురయ్య, కన్వీనర్ పూరెల్ల మధు, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, బొల్లం సంపత్‌వర్మ, రేవంత్, గాజుల తిరుపతి, నవీన్‌కుమార్, అనిల్, అవినాష్, అంది రవిందర్, రాజు. సంపత్, పద్మారావు, అజిత, వనిత, చందన, స్వాతి, మమత, శైలజ తదితరులున్నారు.




# హైదరాబాద్‌కు తరలి వెళ్లిన గౌడ నాయకులు

**మానకొండూర్, ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలకు మానకొండూర్ మండల గౌడ సంఘం నాయకులు పోస్టర్ ఆవిష్కరించి, హైదరాబాద్‌కు మంగళవారం తరలి వెళ్లారు. హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయిపాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం మాజీ ఎంపీ బుర్ర నరసయ్యగౌడ్‌ను తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్యాల రాములుగౌడ్‌ను సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతిగౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ గోపగోని నవీన్‌గౌడ్, మానకొండూర్ మండల అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, తిమ్మాపూర్, కరీంనగర్ మండలం అధ్యక్షుడు రావుల శ్రీనివాస్‌గౌడ్, బూస శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు బుర్ర భూమయ్యగౌడ్, గౌడ యువజన సంగం జిల్లా నాయకులు మల్యాల నరేందర్ మర్యాదపూర్వకంగా కలిసి హర్థిక శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన రాజేందర్

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూర్ కేంద్రంలో ని మండల పరిషత్ ఉన్నత పాఠశాల(బాలికలు)విద్యార్థులకు బెస్ట్ ఫౌండేషన్ ఎన్జీవో నిర్వాహకులు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆరెపల్లి రాజేందర్ 60వ జన్మదినం వేడుకల సందర్భంగా మంగళవారం పాఠశాల విద్యార్థులకు 100ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరెపల్లి రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని తెలిపారు. తాను చదువుకున్న పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, సతీఅనసూర్య, ఆరెపల్లి జయద్ర, మంజుల, రమ, విద్యార్థులు పాల్గొన్నారు.



# మంగపేట మండలంలో గీతాలాపనకు భారీ స్పందన

### తరలివచ్చిన విద్యార్థులు, యువజన సంఘాలు, వ్యాపారులు

**మంగపేట ఆగష్టు16, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో 75సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు తెలంగాణా రాష్ట్రసామూహిక మంగపేట జాతీయగీతం గీతాలపన కార్యక్రమానికి భారీ స్పందన వచ్చింది. ఉదయం 11.30గంటలకు పాఠశాలల విద్యార్థులు, యువకులు, ప్రజా సంఘాలు, గ్రామస్తులు, మహిళా సంఘాలు, వ్యాపారులు పెద్ద ఎత్తున గ్రామాల్లో ఏర్పాటు చేసిన కూడళ్లకు చేరుకుని అక్కడికి వచ్చిన అధికారులు స్వాతంత్ర్యం మొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. కమలాపురంలోని అంబేద్కర్ సెంటర్‌లో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జాతీయగీతాన్ని ఆలపించారు. ప్రతీ ఒక్కరికీ దేశ భక్తి ఉండాలని, ఆవిధంగా అలవర్చు కోవాలని సూచించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని గుర్తు చేసుకోవాలని వారు సూచించారు.



# మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అత్యుత్తమ సేవా పురస్కారం అందుకున్న నాబార్డ్ జిల్లా అధికారి మనోహర్‌రెడ్డి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా సోమవారం సిరిసిల్ల జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, జిల్లాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న నాబార్డు జిల్లా అధికారి మనోహర్‌రెడ్డికి ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వ్యవసాయ, గ్రామీణ రంగాల్లో బహుళ ప్రయోజనాలు చేకూర్చే లక్ష్యంతో జూన్ 2021లో నాబార్డ్ క్లస్టర్ కార్యాలయంను కరీంనగర్‌లో ఏర్పాటు చేసింది. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల వ్యవ సాయ మరియు గ్రామీణ అభివృద్ధికి నాబార్డు క్లస్టర్ కార్యాలయం కరీంనగర్ నుండి గ్రామీణ ప్రజలకు చేరువగా ఉండి, ప్రజలకు, బ్యాంకులకు సరియైన దిశానిర్దేశం చేసూ్త సేవలందిస్తున్నది. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో 3 వాటర్ షెడ్‌లు(గంభీరావుపేటమండలంలో), 8-రైతు ఉత్పత్తిదారుల సంఘాలు(ఎఫ్‌పివో)లు, 2- గ్రామీణ మార్కెట్‌లు, 210-ఎస్‌హెచ్‌జి మహిళలకు వివిధ రకాల శిక్షణలు, ఎక్స్‌పోజర్ విజిట్‌ల కొరకు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధి కొరకు పీఏసిఎస్ ఆస్ ఎంఎస్‌సి పథకంలో భాగంగా గోదాములకు, షాపింగ్ కాంప్లెక్ స మొదలగు వాటికి నాబార్డు ఆర్థిక సహాయం అందించి జిల్లా అభివృద్ధిలో నాబార్డు జిల్లా అధికారి మనోహర్‌రెడ్డి ముఖ్య పాత్రి పోషిస్తున్న సందర్భంలో ఈ పురస్కారం దక్కింది.



# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

## మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో న్యాయం అందించే న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ హామీ ఇచ్చారు. మంగళవారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, కలెక్టర్ ఆర్‌వి కర్ణన్‌తో కలిసి మంత్రి గంగుల మట్లాడారు. అడ్వకేట్లకు కోర్టు భవనానికి సమీపంలో నివాస సముదాయం కొరకు స్థలాన్ని గుర్తిస్తామన్నారు. నెల రోజుల్లో స్థలంపై పూర్తి స్పష్టతను ఇవ్వడం జరుగుతుందన్నారు. కరీంనగర్ జిల్లాపై రాష్ట్ర ముఖ్యమంత్రికి మంచి అభిప్రాయముందని, తెలంగాణ ఉద్యమాన్ని సైతం కరీంనగర్ నుంచే ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ అభివృద్ధికికై శ్రీ వెంకటేశ్వర్ స్వామి దేవాలయం, సౌత్ ఏసియాలోనే పెద్దదైన కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, మెడికల్ కాలేజీలను మంజూరు చేశారని పేర్కొన్నారు. అదే విధంగా అడ్వకేట్‌లకు హెల్త్‌కార్డుల జారీకి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ కరీంనగర్‌లో 1200 మంది న్యాయవాదుల గృహ సముదాయం కొరకు బహుళ అంతస్థుల సముదాయ నిర్మాణాల కొరకు ప్రభుత్వ పరిపాలన అనుమతుల కొరకు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, నగర మేయర్ వై.సునీల్‌రావు, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, కరీంనగర్ ఆర్డీవో ఆనంద్‌కుమార్, తహసీల్దార్ తదితరులున్నారు.



# జాతీయ గీతాలాపనలో ఎంపిపి భర్త హల్‌చల్

**రామడుగు, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ గీతాలాపన కార్యక్రమం రాష్ట్రమంతటా చేపట్టింది. ఇందులో భాగంగా మండలంలోని చిప్పకుర్తి గ్రామంలో విధ్యార్థులు ప్రభుత్వ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, జాతీయ గీతాలాపన చేసేందుకు రోడ్డుపైకి వచ్చే ప్రయత్నం చేయగా అదే సమయంలో రామడుగు నుంచి గోపాల్‌రావుపేట గ్రామం వైపుగా వెళుతున్న ఎంపిపి భర్త కలిగేటి లక్ష్మణ్ కారును ఆపేందుకు గ్రామస్థులు, విధ్యార్థులు ప్రయత్నించారు. ఈ నేపద్యంలో తిరుగు ప్రయాణంలో ఎంపిపి భర్త కలిగేటి లక్ష్మణ్ ఇంతకుముందు ఎందుకు కారు ఆపే ప్రయత్నం చేశారు.. మీకు నేనెవరో తెలియదా.. ఇక్కడ ఎలా ప్రభుత్వ ఉద్యోగం చేస్తారో చూస్తా అంటూ అక్కడి గ్రామస్తుల ముందే ఉపాధ్యాయులకు వార్నింగ్ ఇస్తూ హల్‌చల్ చేశారు. ఒకింత ఓపికతో ఉన్న గ్రామస్థులు కోపోద్రిక్తులై కలిగేటి లక్ష్మణ్‌తో మీరు ఎంపిపి భర్త అయితే ఏంటని వాగ్వివాదానికి దిగి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం చిప్పకుర్తి గ్రామానికి చెందిన బుర్ర రాజాగౌడ్ మరికొందరు కలిసి ఎంపిపి భర్త తీరుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్ఐ అంజయ్యను వివరణ కోరగా ఎంపిపి భర్తపై ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమేనని, విచారణ చేస్తున్నామని తెలిపారు



# చిగురుమామిడి మండల కంచుకోటగా

## భారత కమ్యూనిస్టు పార్టీని పదిలం చేయాలి

## మండల సీపీఐ 18వ మహాసభలో చాడ వెంకటరెడ్డి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోనే చిగురుమామిడి మండలం భారత కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా, ప్రజా సమస్యలపై ప్రశ్నించే మండలముగా, వరద కాల్వ సాదన పోరాటంపై నిరంతర యుద్ధం చేసింది, ఎంతో మంది సీపీఐ నాయకులు ఎదిగింది కూడా చిగురుమామిడి మండలం నుండే అని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని సీపీఐ భవవన్‌లో జరిగిన మండల సీపీఐ 18వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ గత పూర్వ కంచుకోట వైభవాన్ని తిరిగి తేవడంలో సీపీఐ ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిపి, జడ్పీటీసీతో బాటు సింగిల్‌విండో, సర్పంచ్, ఎంపిటీసీ స్థానాలు ఎక్కువ సంఖ్యలో కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయని, అదే పనిగా పెరుగుతున్న నిత్యవసరాల ధరలు, గ్యాస్, పెట్రోల్ ధరలు, విద్యుత్ చార్జీలు, మాఫీకానీ రైతు రుణం, మంజూరు కాని డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఆసరా పెన్షన్స్ ఇవ్వడం లేదని, ధరణీ పోర్టల్లో ఉన్న భూసమ్యలను పరిష్కరించడం లేదని, అర్హులైన దళితులకు దళిత బంధు ఇవ్వాలని హెచ్చరించారు రానున్న రోజుల్లో సీపీఐని బలోపేతం చేసుకొని, ఎందరో అమరవీరుల త్యాగాలతో కూడిన సీపీఐకి కంచుకోటగా ఉన్న మండలంలో మళ్ళీ ఎర్రజెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పొనగంటి కేదారి, సహాయ కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గూడెం లక్ష్మి, అందె స్వామి, బోయిని అశోక్, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తేరాల సత్యనారాయణ, జీల సంపత్, అందె చిన్న స్వామి, బూడిద సదాశివ, శ్రీమూర్తి రమేష్, ఎనగంధుల రాజయ్య, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కొంకట ప్రశాంత్, నాయకులు ముద్రకోల రాజయ్య, అనుమోజు జనార్ధన్, రాకం అంజవ్వ, బింగి భాస్కర్ పాల్గొన్నారు.




# 108లో ప్రసవం...

**రుద్రంగి, ప్రభాతవార్త :**

పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108లో రుద్రంగి నుండి చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా అంబులెన్స్‌లో



ప్రసవించిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఎస్.రజిత పురిటి నొప్పులతో బాధపడుతుండగా 108కు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన రుద్రంగికి చేరుకున్న 108 సిబ్బంది పురిటినొప్పులతో బాధపడుతున్న రజితను చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చే క్రమంలో మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువయ్యాయి. దీతో అంబులెన్స్ పక్కన పెట్టి ఆమెకు సుఖ ప్రసవం చేశారు. తల్లీ బిడ్డా ఆరోగ్యంగా ఉన్నట్లు 108 పైలెట్ వనపర్తి అనిల్, ఆశా వర్కర్ సుజాత తెలిపారు. అనంతరం తల్లీ బిడ్డను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# నేడు మహిళలకు వంటల పోటీ

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**

కోవే సంస్థ ఆద్వర్యంలో బుధవారం కరీంనగర్‌లో మహిళలకు వంటల పోటీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం నగరంలోని శ్వేత హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిర్వాహకురాలు సంధ్యారెడ్డి మాట్లాడుతూ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా (కోవే), మహిళా పారిశ్రామిక వేత్తల స్వదేశీ జాతీయ సంస్థల ఆద్వర్యంలో మేరా స్వాద్ మేరా స్వస్త్ పేరిట పౌష్టిక్ వంట పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కుకరీ కాంటెస్ట్ ద్వారా 150 మంది గ్రామీణ మహిళలను ఫుడ్ ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా మార్చాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా మంత్రి గంగుల కమలాకర్, గౌరవ అతిధులుగా డిప్యూటీ మేయర్ స్వరూపారాణి హాజరుకానున్నట్లు తెలిపారు. నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజు 200 రూపాయలతో ఈ పోటీలో పాల్గొనే వారందరికీ బహుమతులు, ఆప్రాన్లు, సర్టిఫికెట్లు ఇవ్వబడతాయన్నారు. ఆసక్తి కలవారు మరిన్ని వివరాలకు 9866668911, 9100937265 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# 30 పడకల ఆసుపత్రి మంజూరు చేస్తానాని హామీ ఇచ్చిన కేటీర్

## హామీ నేరవేర్చక పోగా నీరసన కార్యక్రమం చేసిన బిజేపి కార్యకర్తల పై పోలిసులు దాడి

**ప్రభాత వార్త ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మడలంలో భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట 16.05.2018 రోజున ఇచ్చిన హామీ 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి హామీ 51 నెలలు గడుస్తున్నా హామీని నెరవేర్చకపోవడంతో మండల శాక ఆద్వర్యంలో బస్‌స్టాండ్ ఆవరణంలో నిరసన వ్యక్తం చేస్తుండగా ఇల్లంత కుంట ఎస్సై మామిడి మహేందర్ బీజేపి కార్యకర్తలపై దురుసుగా ప్రవర్తిస్తు కార్యకర్తల ను కోట్టుకుంటు తిసుకుపోయరు.ఇట్టి విషయం పై ఇల్లంతకుంట బీజేపి అద్యక్షుడు బెంద్రం తిరుపతి రెడ్డి మట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అదికార బలంతో మాపై పోలిసులు ఇలా దౌర్జన్యంగ కోట్టడం సరికాదని పోలీసుల వ్యవస్త కూడ ఒక్క అదికార పార్టీ కి కాకుండ సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు ఈ రోజు ఇల్లంతకుంట మండలములో 30 పడకల ఆసుపత్రి అందరికి సౌకర్యాం ఉండాలనే మేము రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోస్తుండగా ఇలా ఈరోజు ఎస్సై మా కార్యకర్తల పై దౌర్జన్యం గా కొట్టడం ఎంత వరకు న్యాయం అని తెలంగాణ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బోల్లరం ప్రసన్న చుక్క రమేష్ బండరి రాజు మమిడి హరిష్ వజపెల్లీ శ్రీకాంత్ సింగిరెడ్డి ప్రవిణ్ రంజిత్ సాయి ప్రసాద్ అనిల్ వేణు తదితరులు పాల్గోన్నారు



# మా సహనాన్ని పరీక్షిస్తే సహించేది లేదు

**- సీఎం కేసీఆర్ డైరెక్షన్లోనే టిఆర్ఎస్ నాయకుల దాడులు**

**- మండల బిజేవైఎం అధ్యక్షుడు కోల ఆంజనేయులు**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

రాష్ట్ర బిజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రలో బిజేపీ నాయకులపై టిఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని బిజెపి నాయకులు తీవ్రంగా ఖండించారు. టిఆర్ఎస్ లీడర్ల దాడికి నిరసనగా తంగళపల్లి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని దహనం చేయడానికి ప్రయత్నించిన బిజెపి నేతలను పోలీసులు అడ్డుకోగా పోలీసులకు, బిజెపి నాయకులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో బీజేపీ నేతలను పోలీసులు స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలన నడుస్తోంది అన్నారు. ప్రశ్నించే గొంతులపై దాడి చేసే నీచపు సంస్కృతికి టిఆర్ఎస్ నాంది పలుకుతుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతల సహనాన్ని టిఆర్ఎస్ నేతలు అలుసుగా చూస్తే.. మా పవరెంటో చూపిస్తాం అంటూ మండిపడ్డారు. రానున్న రోజుల్లో ప్రజలే టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మరోసారి బిజెపి నేతల జోలికి వస్తే దాడికి ప్రతిచర్య తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సిరిసిల్ల వంశీ, ఓబిసి మోర్చా అధ్యక్షులు కాశిచరణ్, బిజెపి సీనియర్ నాయకులు గజభీంకార్ సంతోష్, బీజేవైఎం జిల్లా సెక్రటరీ హేమంత్రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు మంచికట్ల ప్రసాద్, రాధ వినయ్ కిషన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అబ్బాడి తిరుపతి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతో భరోసానిస్తుందన్నారు. చెక్కులను మంజూరు చేసిన సీఎం కేసీఆర్ మంత్రి కేటిఆర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, ఎంపిటిసి వెంకట్రావు, నేరెళ్ల ప్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్గౌడ్, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ కొమ్మిటి రాజిరెడ్డి, ఉపసర్పంచ్ నర్రా సతీష్రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పూసపెల్లి రాంచంద్రం, తాలపల్లి శ్రీనివాస్, కొత్తపెల్లి శ్రీనివాస్, గుంటి రమేష్, కపరవేని మల్లయ్య, ఎండీ షరీఫ్, మదరపు సత్తిరెడ్డి, గీస నర్సయ్య, బర్ల ఎల్లయ్య, సుతారి మల్లారెడ్డి, సాయిలి పూర్ణ, మల్లమారి ప్రభాకర్, ఎస్డి అఫ్రోజ్లు పాల్గొన్నారు.



# ఉప్పొంగిన దేశభక్తి...

**- ఊరూరా జాతీయ గీతాలాపన**

*చందుర్తి, ప్రభాతవార్త :*

భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా దేశభక్తి ఉప్పొంగింది. చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో, వాడ వాడలా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, యువతీ యువకులు పాల్గొని తమ దేశభక్తిని చాటారు. ఉదయం 11.30ని.లకు సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఎక్కడికక్కడ ప్రజలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు రోడ్లపైకి వచ్చి ప్రధాన కూడళ్ళు, గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు నిలబడి జాతీయ గీతాన్ని ఆలపించారు. వాహనదారులు తమ వాహనాలు ఆపి జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలు త్యాగం చేశారని వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు జాతీయ జెండాలతో సామూహిక గీతాలాపనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ పొన్నాల శ్రీనివాసరావు, ఎంపిడివో రవీందర్, సిఐ శ్రీలత, ఏపీఎం రజిత, ఎంపీవో ప్రదీప్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,



# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

*చందుర్తి, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని చందుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అన్నారు. చందుర్తి మండలంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్తో కలిసి పంపిణీ చేశారు. మర్రిగడ్డ గ్రామానికి చెందిన బొడిగె శేఖర్కు 53 వేలు, మూడపల్లి గ్రామానికి చెందిన బొప్ప వెంకన్నకు రూ.45 వేలు, కట్టలింగంపేటకు చెందిన గుడిపెల్లి గణేష్కు 19 వేలు, మూడపల్లికి చెందిన నక్క లావణ్యకు 14 వేలు, గండికోట రవికి 10,500 రూపాయలు, లింగంపేటకు చెందిన రవీందర్రావుకు 10 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఒకవైపు నిరుపేదలకు కార్పోరేట్ వైద్య సేవలు అందిస్తూనే మరోవైపు సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతనందిస్తుందని తెలిపారు. వేములవాడ ఎమ్మెల్యే రమేష్బాబు కృషితో చందురిత మండలానికి ఎప్పటికప్పుడు పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరవుతున్నాయని తెలిపారు. రాగద్వేషాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా కృషిచేస్తామని తెలిపారు. చెక్కుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే రమేష్బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు చిలుక అంజిబాబు, ఏనుగుల జమున శ్రీనివాస్, మ్యాకల పర్శరాములు, లింగంపల్లి కరుణాకర్, దుమ్మ అంజయ్య, ఎంపిటిసి దారం కావ్యశ్రీ బాల్రెడ్డి, నాయకులు మరాటి మల్లిక్, పుల్కం మోహన్, కత్తి శ్రీనివాస్, పుల్కం రవి, సిరిగిరి సుధాకర్, వట్టిమల్ల రవి, దారం రాజిరెడ్డి, కట్కూరి ఏలియా, ఆదిత్యరెడ్డి, గసికంటి పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.



# పంట చేనులో జాతీయ గీతాలాపన

**చందుర్తి, ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు దేశమంతటా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించగా చందుర్తి మండలం మూడపల్లి అనుబంధ గ్రామం గోస్కులపల్లి గ్రామంలో వార్డు సభ్యులు అనిల్, వరినాట్లు వేస్తున్న రైతులు పంట పొలంలోనే జాతీయ జెండాను ఏర్పాటు చేసి గీతాలాపన చేశారు. పంట చేనులో జాతీయ గీతాలాపన చేసిన రైతులను మండల ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.



# ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచ్కు సన్మానం

*చందుర్తి, ప్రభాతవార్త :*

అభివృద్ధిలో దూసుకెళ్తున్న చందుర్తి మండలం మూడపల్లి గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబును మంగళవారం స్థానిక రైతు వేదికలో గ్రామస్థాయి ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ మాట్లాడుతూ మూడపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికై, భారత స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా సర్పంచ్ చిలుక అంజిబాబు ప్రశంసా పత్రం అందుకోవడం మండలానికి ఆదర్శమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పల్లె ప్రగతిలో భాగంగా వస్తున్న నిధులతో గ్రామంలో అన్ని హంగులతో రైతు వేదిక, పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మించి అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం సంతోషకరమన్నారు. మూడపల్లి రైతు వేదికను రాష్ట్రంలోనే రోల్ మోడల్గా తీసుకుని ప్రచారం చేయడం ఎంతో గర్వకారణమన్నారు. మూడపల్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సర్పంచ్ అంజిబాబు, పాలకవర్గం, గ్రామస్తుల కృషి చాలా గొప్పదన్నారు. ఎమ్మెల్యే రమేష్బాబు కృషితో గ్రామాన్ని మరింత అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లయ్య, సర్పంచులు దుమ్మ అంజయ్య, మ్యాకల పర్శరాములు, లింగంపల్లి కరుణాకర్, ఎంపిటిసి కావ్యశ్రీ బాల్రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మరాటి మల్లిక్, బొప్ప వెంకన్న, ఏలియా, రవి, అనిల్, గ్రామస్థాయి ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో సామూహిక జాతీయ గీతాలాపన

**- హాజరైన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం తంగళపల్లి మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, యువకులు ఉదయం 11.30ని.లకు సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం పోరాడి, స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయులను వారి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. ప్రతిఒక్కరూ దేశభక్తిని అలవరుచుకుని ముందుకు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస రాజు, మండల తహసీల్దార్ పి.సదానందం, ఎంపిడివో పి.లచ్చాలు, స్థానిక సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఎంపిటిసి కోడి అంతయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ యూత్ నాయకులు బండి జగన్, నేరెళ్ల అనిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, బిజెపి నాయకులు కోల ఆంజనేయులు, గజభీంకార్ సంతోష్ పాల్గొన్నారు.



# పొన్నం ప్రభాకర్ పాదయాత్రలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి

**రుద్రంగి, ప్రభాతవార్త :** కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు చేపట్టిన పాదయాత్రలో డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి పాల్గొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రం నుండి పొన్నం ప్రభాకర్ చేపట్టిన పాదయాత్ర 8వరోజు కేశవపట్నం వరకు దాదాపు 110 కిలోమీటర్లకు చేరింది. ఈ పాదయాత్రలో మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్తో కలిసి డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి పాల్గొన్నారు.

# ఉప్పొంగిన దేశభక్తి

## -- కన్నుల పండుగగా సామూహిక జాతీయ గీతాలాపన

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మంగళవారం ఉదయం 11.30 నిమిషాలకు కరీంనగర్ ఉమ్మడి మండల వ్యాప్తంగా చేపట్టిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం దేశభక్తితో ఉప్పొంగింది. మండలంలోని రేకుర్తి 18వ డివిజన్ అంబేద్కర్ చౌరస్తాలో కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల విద్యార్థిని, విద్యార్థులు, డివిజన్ ప్రజలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘం నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ గీతం ఆలపించారు.

**-- నగునూర్ గ్రామంలో....**

మండలంలోని నగునూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ చౌరస్తాలో మంగళవారం ఉదయం 11.30 నిమిషాలకు ఏర్పాటు చేసిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పుల శ్రీధర్ ఆధ్వర్యంలో దేశ భక్తి ఉప్పొంగేలా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని జాతీయ గీతాన్ని అలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పుల శ్రీధర్ మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారిని, వారి కృషిని, కారణాలను నేటి యువత క్షుణ్ణంగా తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు.

**-- కొత్తపల్లి మున్సిపల్‌లో....**

భారత స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్, బస్టాండ్, సంగం చౌరస్తా వద్ద సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రుద్రరాజు మాట్లాడుతూ.... జాతీయ గీతాలాపన కార్యక్రమం పట్టణ వ్యాప్తంగా విజయవంతంగా జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, మెప్మా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**-- నాగుల మల్యాల గ్రామంలో....**

కొత్తపల్లి మండలం నాగులమల్యాల గ్రామంలో వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గోదల నగేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోల సంపత్, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం శైలాజ, ఏఎన్ఎం భాగ్య, ఆశ వర్కర్లు, వరలక్ష్మి, కళ, వివోఏలు ఎడ్ల లత, మండల వసంత, ఫీల్డ్ అసిస్టెంట్ మ్యాక శ్రీనివాస్, కారోబార్ మధు, ప్రైమరీ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



# నాన్న తాతల జ్ఞాపకార్థం 10వ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, బుక్స్ పంపిణీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్వర్గీయ అంబాల రాములు, అంబాల మల్లమ్మ, అంకూస్, అంబాల లింగయ్య జ్ఞాపకార్థంగా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు క్వాలిటీ స్కూల్ బ్యాగ్స్ అన్ని సబ్జెక్టుల నోట్ బుక్స్, పెన్నులను దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... పేదరికాన్ని నిర్మూలించాలంటే చదువు ఒక్కటే మార్గం అని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్నా జ్ఞాన సమాజాన్ని నిర్మించడంలో భాగంగా పే బ్యాక్ ద సొసైటి అనుగుణంగా ట్రైం టాలెంట్ ట్రెజరీ పేద ప్రజలకు ఇస్తూ తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఒక రకంగా సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అదే విధంగా పిల్లలు చెడు వ్యసనాలకు లోను కాకుండా సత్ప్రవర్తనతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను నిర్లక్ష్యం చేయుద్దని సూచించారు. విద్యాలందరూ కూడా ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకుని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూగల పరశురాములు, వార్డు మెంబర్లు తోకల సత్యనారాయణ, బండి రవీందర్, మ్యాకమల్ల వెంకటేష్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# బయో కెమికల్ ఇంజనీరింగ్ బయో టెక్నాలజీలో రవీందర్‌కు డాక్టరేట్

మల్యాల, ప్రభాత వార్త:

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో బయో కెమికల్ ఇంజనీరింగ్ బయోటెక్నాలజీ సబ్జెక్టు, కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో మల్యాల మండలం ఓగులాపూర్‌కు చెందిన అడ్డగట్ల రవీందర్ డాక్టరేట్ సాధించాడు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆచార్య పి. రాజా రావు పర్యవేక్షణలో ప్రొడక్షన్ ఆఫ్ బయో ఫ్యూయాల్స్ ఫ్రోమ్ రేనేవబుల్ రిసోర్సెస్ యూసింగ్ మైక్రో ఆర్గనిస్మ్స్‌తో నోవెల్ బయో ప్రాసెస్ ఇంటెన్సిఫికేషన్ టెక్నాలజీస్ అను అంశంపై విస్తృతమైన పరిశోధర పూర్తి చేసి సమర్పించిన పరిశోధన గ్రంథంను పరిశీలించిన ఓయూ పరీక్షల విభాగం అధికారులు ఆయనకు బయో కెమికల్ ఇంజనీరింగ్ అండ్ బయో టెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి పట్టా ప్రదానం చేస్తున్నట్లు ఓయూ ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా డాక్టరేట్ సాధించిన రవీందర్‌ను ఓయూ, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, స్నేహితులు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు అభినందించారు.



# బిజెపికి ప్రజాదరణ ఓర్వలేకనే టిఆర్ఎస్ దాడులు

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ నిర్వహిస్తున్న ప్రజాసంగ్రామ యాత్రకు ప్రజాదరణ చూసి ఓర్వలేకనే టిఆర్ఎస్ గుండాలు రాళ్ళతో దాడులకు పాల్పడుతున్నారని మల్యాల బిజెపి ఓబిసి మోర్చా నాయకులు ఆరోపించారు. జనగామ జిల్లా దేవరుప్పులలో బండి సంజయ్ యాత్రలో రాళ్లతో దాడులకు పాల్పడి గాయపరిచిన సంఘటనకు నిరసనగా మంగళవారం కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల క్రాస్ రోడ్డు వద్ద ఓబిసి మండల శాఖ ఆధ్వర్యంలో సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మునుముందు ఇలాంటి దాడులు జరిగితే ప్రతి చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షులు గుండేటి గంగారం, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, మల్యాల ఎంపిటిసి రాచర్ల రమేష్, బలవంతపు ఎంపిటిసి సంఘని రవి, సీనియర్ నాయకులు బోట్ల ప్రసాద్, కొక్కెర మల్లేశం యాదవ్, రమేష్, అనిల్, గంగారం, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# 18న తాటిపల్లి గురుకులంలో ఆటల పోటీలు

మల్యాల, ప్రభాత వార్త:

స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా మల్యాల మండలంలోని విద్యార్థులకు తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఈనెల 18న ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు మల్యాల మండలం విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. బాలురకు కబడ్డీ, బాలురకు వాలీబాల్, బాలికలకు కబడ్డీ పోటీలను నిర్వహించి మండల స్థాయిలో ఎంపికైన వారికి ఈనెల 19న జగిత్యాల మినీ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి క్రీడ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

# మసీద్‌లో జాతీయ గీతం ఆలాపన

మల్యాల, ప్రభాత వార్త:

స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా సిఎం ఇచ్చిన పిలుపు మేరకు మల్యాల మండలంలో మంగళవారం ఉదయం 11.30 నిమిషాలకు



సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలతో పాటు మల్యాల మేజర్ గ్రామ పంచాయితీ సహా అన్ని గ్రామ పంచాయితీలలో సామూహిక జాతీయ గీతం ఆలపించారు. అంతేకాకుండా రామన్నపేట గ్రామంలో ఇదే సమయంలో మసీద్‌లో జాతీయ గీతాన్ని ఆలపించి తమ దేశ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఆజారుద్దీన్, టిఆర్ఎస్ నాయకులు రియాజ్‌తో పాటు పలువురు ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ చిరంజీవిని సన్మానిస్తున్న నాయకులు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల ఎస్ఐ చిరంజీవి స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రాష్ట్ర మంత్రి



కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం పొందడం పట్ల మంగళవారం మల్యాల మండలం నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఎస్ఐ చిరంజీవిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి బొకే అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మల్యాల మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు ఆసం శివ, టిఆర్ఎస్వీ నాయకులు మునుగురి రాకేష్, పూదూరి చందు పాల్గొన్నారు.

# బిర్లా ఓపెన్ మైండ్స్‌లో సామూహిక జాతీయ గీతాలాపన

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు నగరంలోని బిర్లా ఓపెన్‌మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఉదయం 11.30 గంటలకు సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం చేపట్టారు. దేశ సమగ్రతను కాపాడేలా, దేశభక్తిని పెంపొందించేలా ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు. పాఠశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ భబిత విశ్వనాథన్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.



# సాముహిక జాతీయ గీతాలాపనతో మార్మోగిన మెట్‌పల్లి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాముహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాతబస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద అందరితో కలిసి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తూ మంగళవారం జనగణమన జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన పోలీస్, మున్సిపల్, ఆధికారులకు ప్రత్యేక కృతజ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, కమీ షనర్ సమ్మయ్య, సిఐ శ్రీనివాస్, ఎస్సై సదాకర్, కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

**డా.మురళి ఆధ్వర్యంలో ఒగ్గు కళా విన్యాసం...**

75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సాముహిక జాతీయ గీతాలాపాన కార్యక్రమం సందర్భంగా ఆత మ్కూర్‌కు చెందిన డా.మురళి ఆధ్వర్యంలో ఒగ్గు కళా విన్యాసాన్ని మంగళవారం ప్రదర్శించారు. ఒగ్గుడోలు వాయిద్యంలో చిన్ననాటి నుండి వాయిస్తూ నేడు ఒక గ్రూప్‌గా ఏర్పడి వివిధ కార్యక్రమాలలకు హాజరవుతూ తనతో పాటు తన కుమారుడికి కూడా ఒగ్గుడోలు వాయిద్యంలో మెళుకువలు నేర్పిస్తున్నాడు. మెట్‌పల్లి సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాముహిక జాతీయ గీతాలాపాన కార య్రక్రమంలో భాగంగా ఆత్మకూర్ ఒగ్గు కళాకారులు దుర్గదాస్, తిరుపతి, మోక్షిత్, పవన్, భూమేష్‌లు విన్యాసాలు ప్రదర్శించగా చూపరులను ఆకట్టుకున్నాయి. కాగా వీరిని సిఐశ్రీనివాస్, ఎస్సై సదాకర్, కమీషనర్ సమ్మయ్యతో పాటు పలువురు అభినందించారు.

**మెట్‌పల్లి కోర్టు ఆవరణలో...**

మెట్‌పల్లి కోర్టు ఆవరణలో సాముహిక జాతీయ గీతాలపాన కార్యక్రమాన్ని మంగళవారం న్యాయవాదులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు వెంకటనర్సయ్య, వెంకటస్వామి, బర్ల సంతోష్, భువనేశ్వర్, మెహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వినయ్, మహేష్, ప్రభాకర్, సాయికృష్ణ, శంకర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో...**

75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మెట్‌పల్లి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి అధ్వర్యంలో సంఘ సభ్యులు పట్టణంలో పలు వీధుల గుండా మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద సాముహిక జాతీయ గీతలాపాన కార్యక్రమంలో పాల్గొని జాతీయ గీతాలాపాన చేశారు.

**మెట్‌పల్లి మండలంలో...**

75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మెట్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, గ్రామ కూడళ్ళ వద్ద, ఆయా పార్టీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా సంఘాలలో, యువజన సంఘాలలో మంగళవారం సాముహిక జాతీయ గీతాలాపాన కార్యక్రమంలో భాగంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, గ్రామ కూడళ్ళ వద్ద, ఆయా పార్టీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా సంఘాలలో, యువజన సంఘాలలో మంగళవారం సాముహిక జాతీయ గీతాలాపాన కార్యక్రమంలో భాగంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్థులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, గ్రామ కూడళ్ళ వద్ద, ఆయా పార్టీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ఆయా సంఘాలలో, యువజన సంఘాలలో మంగళవారం సాముహిక జాతీయ గీతాలాపాన కార్యక్రమంలో భాగంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్థులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## సామూహిక జాతీయ గీతాలాపనతో దేశభక్తిని చాటుకున్న మండల ప్రజలు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 16 మంగళవారం ఉదయం 11-30 గంటలకు జాతీయగీతం ఆలపించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల మంది పౌరులందరూ ఎక్కడ ఉన్నా నిలబడాలని పిలుపు నిచ్చిన సందర్భంగా ఇల్లందకుంట మండలంలోని ప్రధాన కూడలి వద్ద మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తూ సామూహిక జాతీయ గీతాలాపన చేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. దీనితో మండల వాతావరణం ఒక్కసారిగా దేశభక్తితో నిండిపోయింది. ప్రతీ తల్లిదండ్రులు తమ పల్లలకు విలువలతో పాటు, దేశభక్తిని వారి మనసులలో నింపి భవిష్యత్ తరాలలో దేశభక్తి పెంపొందేలా కృషి చేయాలని పలువురు మేధావులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడీఓ విజయలక్ష్మీ, తహసీల్దార్ మాధవి, ఎస్ఐ తోట తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పౌరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వీఆర్‌ఏల సమ్మె శిబిరం వద్ద జాతీయ గీతాలాపన

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**

ఇల్లందకుంట మండల వీఆర్‌ఏ జేఏసి అధ్యక్షుడు భైరుమల్ల తిరుపతి ఆధ్యర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె 23వ రోజుకు చేరుకుంది. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఉదయం 11-30 గంటలకు జాతీయగీతాలాపన చేశారు. ఈ సందర్భంగా మండల వీఆర్‌ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్థన్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా ఉత్తర్వులు జారీ చేసి తమను ఆదుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి, కోచైర్మన్ పంజాల జనార్థన్, ప్రధాన కార్యదర్శి భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారి దర్గుల మధుకర్, వీఆర్‌ఏలు అడిచెర్ల తిరుపతి, బోగం విష్ణువర్ధన్, కనుమల్ల మల్లయ్య, దార కౌసల్య, నేరెళ్ళ అనేష, గూడెపు కవిత, చర్లపల్లి కవిత, మాదాసు రమ, ఎం.డి సర్వర్, గుత్తికొండ లింగయ్య, గుత్తికొండ సంపత్, చింత కొమురయ్య, పర్లపల్లి కనుకయ్య, పెనుకుల రాజమల్లు, భాషవేణి రాజకొమురయ్య, మీనుగు సదానందంలు పాల్గొన్నారు



## భగవతిలో జాతీయ గీతాలాపన

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

నగరంలోని భగవతి పాఠశాల ఆద్వర్యంలో ఆజాదీ కా అమృత్



మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ పిలుపుతో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని మంగళవారం భగత్‌నగర్ చౌరస్తాలో నిర్వహించారు. విధ్యార్థుల చేత ఫ్లాష్ మాబ్‌ను నిర్వహించి దేశభక్తి గీతాలతో పలువురిని అలరింపజేశారు. అనంతరం జాతీయ జెండాలను చేతబూని జాతీయగీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బి.రమణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతంగా జాతీయ గీతాలాపన

**రామడుగు, ప్రభాతవార్త:**

భారతదేశ స్వతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల సంధర్భంగా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిద శాఖల అధికారులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. వెలిచాల, వెదిర, కిష్టాపూర్, రామడుగు, గోపాల్‌రావుపేట తదితర గ్రామాల్లో ప్రజలంతా ఒక చోట చేరి ఆలపించారు. కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, యువకులు, నాయకులు తదితరులున్నారు.

## మానకొండూర్‌లో ఘనంగా సాముహిక జాతీయ గీతాలాపన

**మానకొండూర్, ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మానకొండూర్ మండల కేంద్రంలోని కరీంనగర్, వరంగల్ ప్రధాన రహదారిపై మానకొండూర్ సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సాముహిక జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాలపన కార్యక్రమం కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాలపన చేపట్టారు. మండల ప్రత్రినిధులు, విద్యార్థులు, యువకులు, అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొని తమ దేశ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ జిల్లా కమీషనర్ వి.సత్యనారాయణ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని శాఖల అధికారులను, మండల ప్రజాప్రతినిధులను సమన్వయం చేపట్టి సాముహిక గీతాలపనను 1:30 సమయానికి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆకార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామసర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఎంపీటీసీ పిట్టల కవితమధు, మండల నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.






ఆదిలాబాద్ వార్త

# ఘనంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం





**ఉట్నూర్, ప్రభాతవార్త**

దేశానికి స్వాతంత్రం సాధించి 75ఏండ్లు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం కడెం మండల కేంద్రంలో 11.30గంటలకు పాఠశాలల విద్యార్థులు , పట్టణ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఐక్యమత్యమే భారతావని గొప్పతనం అని అన్నారు. అనంతరం చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**సిరికొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంతో పాటు ప్రతి గ్రామ పంచాయతీలో మంగళవారం ఉదయం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నర్మద పెంటన్న, ఎంపీటీసీ పర్వీన్, లతీఫ్, తహసీల్దార్ సర్ఫరాజ్ నాయబ్, ఎంపీడీఓ సురేష్, ఎస్సై నీరేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలాజీ, వ్యాపారులు పాల్గొన్నారు.

**తలమడుగు:** మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మండల అధికారులు, స్థానిక సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు యువకుల 11.30గంట లకు సామూహిక జాతీయ గీతాలాపన చేసి విజయ వంతం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కల్లెం కరుణాకరెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎస్సై ప్రవళిక, వీడీసీ చైర్మన్ రవీందర్, ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ చౌక్ ప్రాంతంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న, అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ భాషా, ఆర్‌డీఓ రమేశ్ పాల్గొన్నారు. విద్యార్థులు, చిన్నారులు జెండాలను పట్టుకొని జై భారత్ నినాదాలతో హోరెత్తించారు.

**ఉట్నూర్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో భాగంగా ఉట్నూర్ మండల కేంద్రంలో ఏఆర్ఎస్ కళాశాల ముందర విద్యార్థులతో, ప్రజలతో కలిసి ఉట్నూర్ టీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ కందుకూరి రమేశ్‌న, సెడ్మె కీసీతారాం, అజీముద్దీన్, ధరణి రాజేశ్, జగ్జీన్, పోశన్న, సతీష్, జుబేర్ ఖాన్‌లతో కలిసి జాతీయ గీతాలాపన ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**జైనథ్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మంగళవారం సామూహిక భారత జాతీయ గీతాలాపన కార్యక్రమం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నిర్వహించారు. ఉదయం 11.30గంటలకు కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో జైనథ్ మండల ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, సర్పంచ్ దుమాల దేవన్న, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, ఎస్సై పెర్సిస్ బిట్ల, ఎంపీటీసీ సుదర్శన్, డైరెక్టర్ ఆడెల్లు, తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీఓ గజానన్, ఎంపీపీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**బోథ్, ప్రభాతవార్త**

అజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం బోథ్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నైలు, ఎస్సై రవీందర్ ఆధ్వర్యంలో జాతీయ గీతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, వివిధ పాఠశాలకు చెందిన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.







## ప్రతి పెద్దవ్వ పెద్దయ్యకు సీఎం కేసీఆర్ ఆసరా ఫించన్

**- ఎమ్మెల్యే అజ్మీరా రేఖాశ్యామ్ నాయక్**

**ఉట్నూర్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం మరో పది లక్షల నూతన పింఛన్లు మంజూరు చేసిందని కనివని ఎరుగని రీతిలో పెన్షన్ కార్డ్స్ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ అన్నారు. ఉట్నూర్ మండలంలో బీర్సాయిపేట్, బాబాపూర్ గ్రామాలకు మంజూరైన 148 పింఛన్ల కార్డు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదింటి పెద్ద కొడుకుగా ప్రతి పెద్దవ్వ పెద్దయ్యకు సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్ పథకం అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వాజ్‌పేయ్ వర్ధంతి

**బోథ్, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో మంగళ వారం ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొర్ల రాజుయాదవ్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో రమేశ్‌రెడ్డి, సూర్యం, ముత్యం, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**బోథ్, ప్రభాతవార్త**

మండలంలోని సొనాల గ్రామానికి చెందిన తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తుల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అహం ప్రాణ ఫౌండేషన్ తరపున ఎంపీపీఎస్ సొనాల పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఎంపీపీఎస్ సొనాల పాఠశాల నుంచి ప్రతి సంవత్సరం మోడల్ స్కూల్‌కు, గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక అవుతున్నారని, విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులకుఉ, ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ, కాంగ్రెస్ వాళ్లవి ఉత్త మాటలే

*** ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు ఉత్తవేనని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అడపడుచులకు కొండంత అండగా కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు నిలుస్తున్నాయని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలోని రైతు వేధికలో మంగళవారం కల్యాణలక్ష్మీ, షాదీముబార్ చెక్కులను అందజేశారు. అనంతరం 48 పింఛన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే 13 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలు పాలించిన వల్ల కడుపులే నింపుకున్నారే గాని ప్రజలకు ఏం చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భగీరథబాయి, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్; ఎంపీడీఓ రమాకాంత్, కన్వీనర్ వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, సర్పంచులు ఆనంద్, కిష్టన్న, రాంబాయి, ఎంపీటీసీ చంటి, టీఆర్ఎస్ నాయకులు జీవన్‌రెడ్డి, ఆత్మ డైరెక్టర్ శాస్త్రీ, సునితారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.





# దేశసమైక్యతకు నిదర్శనం జాతీయ గీతాలాపన..





లక్ష్మణచందాలో జాతీయ గీతాలాపన చేస్తున్న ఎంపిపి పద్మ రమేష్, జడ్పిటిసి, అధికారులు, శాంతి పావురాలను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పోలీసుశాఖ వారి ఆదేశాల మేరకు లక్ష్మణచందా మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రమైన లక్ష్మణ చందా చౌరస్తా వద్ద సామూహియ జాతీయ గీతాలవన కార్యక్రమాన్ని దేశ సమైక్యతను చాటి చెప్పేలా ఘనంగా నిర్వమించారు. ముందుగా సరిగా 11.30 గంటలకు జాతీయ గీతాలాపన చేసి భరతమాతకు నివేదించారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు, అధికారులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహింప తలచి శ్రీకారం చుట్టిన ఈ మహత్కర యజ్ఞానికి అధిక సంఖ్యలో మండల ప్రజలు పాల్గొనడం దేశభక్తికి , సమైక్యత, సంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనమి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడ్వల పద్మ రమేష్, జడ్పిటిసి ఒస రాజేశ్వర్, డిసిసిబి వైస్ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్ రఘునందర్‌రెడ్డి, తెరాస జిల్లా కార్యదర్శి అడ్వల రమేష్,తహసీల్దార్ కవితరెడ్డి, మండల నాయకులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

**కుబీర్, ప్రభాతవార్త**

కుబీర్ మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో ఆయాపాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, డ్వాక్రా గ్రూప్ మహిళలు, పోలీసు, రెవెన్యూశాఖ అధికారులు, వ్యవసాయశాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఐకేపి వారు ఉపాధిహామీతో పాటు అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులతో కుబీర్ మండల కేంద్రంలోని ఆయా గ్రామాల ప్రజలు,కుబీర్ గ్రామస్థులు పలువురు వివేకానంద చౌరస్తాలో సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ముధోల్ తాలూకా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ పలువురు స్వాతంత్ర్య సమరయోధులు గురించి వారు చేసిన త్యాగాల గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భైంసా సీఐ చంద్రశేఖర్, కుబీర్ ఎస్ఐ షరీఫ్ కార్యక్రమానికి బాధ్యత వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశ్వంబర్, ఎంపిడిఓ రమేష్,ఎంఈఓ చంద్రకాంత్,సర్పంచ్ మీరా విజయ్‌కుమార్, డాక్టర్ అవినాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక జాతీయ గీతాలాపన చేస్తున్న దృశ్యం

**లక్షెట్టిపేట, ప్రభాతవార్త**

స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా సీఎం కేసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు జాతీయ గీతాలాపనతో లక్షెట్టిపేట మార్మోగింది. మంగళవారం ఉదయం 11.30 గంటలకు నిమిషం పాటు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై పోలీసుల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్వశక్తి సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించారు. బస్సులు, బైకులు, ఆటోలు, ఇతర వాహనాలన్నీ ఎక్కడికక్కడ ఆవేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే లక్షెటిటపేటలోని అన్ని విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద జాతీయ గీతాన్ని ఆలపించి అనంతరం దేశభక్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సల్మాన్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, సీఐ కరిముల్ల ఖాన్,ఎస్ఐ చంద్రశేఖర్; మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ శ్రీహిరి, మండల విద్యాధికారి రవీందర్, నడిపెల్లి చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్, మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ముధోల్, ప్రభాతవార్త**

స్వాతంత్రం సిద్ధించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆజాదిక అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా ముధోల్ సీఐ వినోద్, ఎస్ఐ తిరుపతి, పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాప ఎంతో వైభంగా జరిగింది. అన్నిశాఖల అధికారులు, సిబ్బందితో పాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్తులు, పాఠశాల మైదానంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు. అదే విధంగా వ్యాపారులు, వాహనదారులు సైతం ఎక్కడికక్కడే ఆగి సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు. పాఠశాల మైదానంలో ఆయా పాఠశాలల విద్యార్థులు 250 అడుగల మువ్వన్నెల జెండా పట్టుకుని భారత దేశ చిత్ర ఆకారంలో నిలబడి జాతీయ గీతాలాపన నిర్వహించిన దృశ్యంతో ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముధోల్ తహసీల్దార్ శామ్ సుందర్, ఎంపిడిఓ సురేష్‌బాబు, మండల విద్యాధికారి మైసాజీ, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ముధోల్‌లో గీతాయ గీతాలాపన చేస్తున్న దృశ్యం

## వర్కర్లను సన్మానించిన సర్పంచ్



**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఉత్తమ పని కనపరిచనందుకు గాను గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. సుధాకర్, ఉత్తమ సేవలందించిన బాబాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి, ఇద్దరు ఉపాధ్యాయులకు బాబాపూర్ సర్పంచ్ కొమ్ము శ్రీవిద్య ఘనంగా సన్మానించి మెమోంటోలు అందజేశారు. అలాగే బాబాపూర్ గ్రామానికి చెందిన 32 పింఛన్లు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు వెంకటరమణ, రాజ రాజేశ్వర దేవస్థానం కమిటి అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి తునికా రాజేవ్వర్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## వీఆర్‌ఏలకు పే స్కేల్ జీవో విడుదల చేయాలి

**- రాష్ట్ర జేఏసి ప్రధాన కార్యదర్శి ఎస్‌కె దాదేమియా**

**ముధోల్, ప్రభాతవార్త**

ప్రభుత్వం వీఆర్‌ఏలకు పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని వీఆర్‌ఏల జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె దాదేమియా అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఏలు చేపట్టిన సమ్మెలో పాల్గొన్నారు. ఆయన వీఆర్‌ఏలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. 23వేల వేల మంది వీఆర్‌ఏలు సమ్మెలో పాల్గొన్నారని వెల్లడించారు. ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలపై సానుకూలనంగా స్పందించాలని కోరారు. ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు వరుగంటి రాము, ఉపాధ్యాక్షుడు గంగాధర్, జిల్లా జేఏసి కార్యదర్శి తహేరుద్దీన్, షేక్ అమీర్, సాయినాథ్, సాయన్న, ధర్మమిత్ర , తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది...

**- బీఏపి పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోష్**

**ఖానాపూర్‌రూరల్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో లా అండ్ ఆర్డన్ గాడితప్పిందని బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌పై సోమవారం జరిగిన దాడిని ఖానాపూర్ బీజేపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోష్ మాట్లాడుతూ బీజేపిని ఎదుర్కోలేక దాడులు జరుతున్నారని మండి పడ్డారు. కేసిఆర్ ప్రభుత్వం పై ప్రజలు విసుగుచెందారని, బీజేపిని ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో దాడులకు పాల్పడితే ప్రతిదాడి తప్పదని హెచ్చరించారు. ఆయనతో పాటు బీజేపి ఖానాపూర్ పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు దేశాయ్ రాము, పందిరి మోహన్, బీజేపి సినియర్ నాయకులు దాదే మల్లయ్య, నల్లా రవీందర్‌రెడ్డి, లక్క వత్తుల రాజేశ్వర్, పిట్టల భూమన్న, నాయకులు మాదేరి శ్రీనివాస్, పరమేశ్వర్ గౌడ్, సుధగోని భూమా గౌడ్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.



# టీఆర్ఎస్‌కు ఏడుగురు ప్రజా ప్రతినిధులు రాజీనామా

*** సమస్యలు పరిష్కారం కానందుకే పార్టీకి రాజీనామా * ప్రజల్లో తిరగలేక పోతున్నాం**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి,ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని బెజ్జూర్ మండలానికి చెందిన ఏడుగురు అధికార టీఆర్ఎస్ పార్టీ గిరిజన ప్రజా ప్రతినిధులు మంగళవారం టీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనలో జిల్లా వ్యాప్తంగా చర్చాంశనీయమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అధికార పార్టీ నుండి గెలుపొంది ప్రజా ప్రతినిదులుగా కొనసాగుతున్నప్పటికి తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, వాగ్దానాలు ఇప్పటికి తీర్చలేక పోతున్నందున ప్రజలు తమను నిలదీస్తున్నారని, తాము వారి వద్ద మాట్లాడలేక పోతున్నామని,గ్రామాల్లో వారి ముందర తలెత్తుకుని తిరగలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వాపోతున్నారు. సమస్యలపై మండల జనరల్ బాడీ సమావేశాలు, జిల్లా పరిషత్ సమావేశాల్లో పలుమార్లు విన్నవించుకున్నప్పటికి సమస్యలు పరిష్కారం కావడం లేదని తమ రాజీనామాతోనైనా అధినాయకత్వం స్పందించి సమస్యలను తీర్చాలని లేని పక్షంలో తాము మూకుమ్మడిగా పదవులకు కూడా రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు తేల్చి చెప్పారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉన్నప్పటికి తమ సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని బెజ్జూర్ మండల కేంద్రం నుండి సోమిని మార్గం మధ్యలో ఉన్న రెండు ఒర్రెలపై ఇప్పటి వరకు హైలేవల్ వంతెనలు నిర్మాణం పూర్తికాపోవడంతోచాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రతీ సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే తాము సమావేశాలకు వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని అన్నారు. ఒర్రెలు నిండాయంటే గర్భిణిలు పడే కష్టం వర్ణణాతీతమని, గత కొన్ని రోజుల క్రితం ఒక గర్భిణి ప్రసవ వేధనతో 108కి కాల్ చేయగా అంబులెన్స్ కూడా వెళ్ల లేని పరిస్థితిలో ఆమె రోడ్డుపైనే ప్రసవించిందని, పుట్టిన బిడ్డ మూడు రోజులకే మరణించిందని, ఇలా ప్రతీ సంవత్సరం గర్భిణిలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తమ సమస్యలు తీర్చలేని ప్రజా ప్రతినిధులు ఎందుకుని ప్రజలు తమను నిలదీస్తున్నారని జడ్పిటిసి పద్రం పుష్పలత, ఎంపిటిసి ఆత్రం సాయన్న ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందుతుందన్న ఆశతో కొత్త గ్రామ పంచాయతీ అయిన సుర్మీర్ సర్పంచ్ తొర్రెం శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనప్పటికి గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు రావడం లేదని , వచ్చిన నిధులు సరిపోవడం లేదని గిరిజన గ్రామాల సమస్యలను ఎవరు పట్టించుకోవడం లేదని, దశాబ్దాలు గడిచినా ఒర్రెలపై వంతనలు నిర్మాణం కానందున టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశామని ఈ రాజీనామా పత్రాన్ని టీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వానికి సోషల్ మీడియా ద్వారా పంపినట్లు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన వారిలో బెజ్జూర్ జడ్పిటిసి పంద్రం పుష్పలత, కుశ్నపల్లి ఎంపిటిసి ఆత్రం సాయన్న, సుస్మీర్ సర్పంచ్ తొర్రెం శంకర్, సోమిని సర్పంచ్ ఎలాది శారద, మొగవెల్లి సర్పంచ్ ఆలం మంగళ, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి డైరెక్టరన నైతం సత్తయ్య,బెజ్జూర్ సహకార సంఘం డైరెక్టర్ పేదం శ్రీహరి ఉన్నారు.



రాజీనామా పత్రాన్ని చూపిస్తున్న ప్రజా ప్రతినిధులు

# 5 వేల మందితో సామూహిక జాతీయ గీతాలాపన విజయవంతం

వాంకిడి,ప్రభాతవార్త

వాంకిడిలో నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలు ప్రత్యేకను సంతరించుకున్నాయి. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో వాంకిడి సిఐ శ్రీనివాస్, ఎస్ఐ దీకొండ రమేష్, ఎస్ఐ లావణ్య, అధికారులు, ప్రజా ప్రతినిధులు , యువకులు, విద్యార్థులు, నాయకులతో కలిసి పాత జీఎంఆర్ జిన్నింగ్ మిల్లులో ఉదయం 11.30 గంటలకు జాతీయ గీతాలాపన చేసి తమ జాతీయ భక్తిని చాటుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు దేశ భక్తి పాటలకు నృత్యాలు చేసి డీజే పాటకు డ్యాన్సులతో సంస్కృతి సారథిచే నిర్వహించిన కళాకారుల ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకే వజ్రోత్సవాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ సమైక్యత , సమగ్రత కోసం అందరూ ఏకం కావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ దీకొండ రమేష్‌లను అభినందిచంఆరు. ఈ కార్యక్రమంలో డీఎస్పి శ్రీనివాస్, ఎస్‌బిఐ సుధాకర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువకులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవల పురస్కారాలు అందుకున్న అధికారులకు సన్మానం

జైనూర్,ప్రభాతవార్త

ఆయాశాఖల ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవల పురస్కారాలు అందుకున్న అధికారులకు మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఎంపీడీఓ ప్రభుదయను ప్రధాన చౌరస్తా వద్ద సన్మాన చేయగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రభుదయతో పాటు ఐకేపి ఏపీఎం సుజాత, జంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి చెన్న మధుకర్, బ్యాంకు మేనేజర్ గోపాల కృష్ణలను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు, ఎంపిపి కుమ్ర తిరుమల విశ్వనాథ్, ఎస్ఐ ప్రభుదయ, సీనియర్ నాయకులు మెస్రం అంబాజిరావు, జాడి రవీందర్, సన్‌రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమిల్, హెడ్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీకాంత్, సర్పంచ్ కుమ్ర శ్యాంరావు, మడావి భీంరావు, నాయకులు కనక గంగారం, జన్నవార్ పవన్‌కుమార్, సయ్యద్ ముబీన్, పవార్ తుకారాం, హైదర్, మజర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# చలి పిడుగు పడి గొర్రెలు మృతి

కౌటాల, ప్రభాతవార్త

మండలంలోని శిర్ష గ్రామంలో మంగళవారం 3 నుండి 4 గంటల ప్రాంతంలో చలి పిడుగు పడి గ్రామానికి చెందిన కారణం మల్లేష్‌కు చెందిన 13 గొర్రెలు ఇంటి ఆవరణలో గల పశువుల దొడ్డిలో చనిపోయినట్లు తెలిపారు. అనంతరం పశువైద్యాధికారి శ్రీకాంత్ గొర్రెలను పరిశీలించారు. తనకు ప్రభుత్వం ద్వారా సహాయాన్ని అందించాలని మల్లేష్ కోరారు.



# హై లెవల్ బ్రిడ్జి నిర్మించండి

బోథ్, ప్రభాతవార్త

మండల పరిధిలోని ధన్నూర్(బి) వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈఈని కలిసి సమస్యను విన్నవించారు. వర్షాకాలంలో వాగులో లెవల్ బిడ్జి కంటే ఎత్తు నుంచి ప్రవహించడం , గ్రామం చుట్టూ అనేక వాగులు, ఒర్రెలు ఉండడం వల్ల అత్యవసర సమయాల్లో వైద్య సేవలు అందక ప్రాణ పాయస్థితికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన ఈఈ త్వరలోనే స్థల పరిశీలన చేస్తామని, గతంలో కూడా ప్రపోజల్ పంపినట్లు పేర్కొన్నారు.



# ప్రశంసా పత్రం అందుకున్న సర్పంచ్, ఎస్సైలకు సన్మానం

నేరడిగొండ, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నేరడిగొండ మండల ఎస్సై మహేందర్, గ్రామ పంచాయతీ సర్పంచ్ పెంట వెంకటరమణ ఉత్తమ అవార్డు అందుకున్నారు. మంగళవారం వీరిని గుత్పాల గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు లింగంపల్లి సురేష్, గ్రామ పటేల్ పెందూర్ భీం రావు, సిడాం హనుమంతు, గొడం జుగేందర్, అభిలాష్, కొండా రాజేందర్, గొడం లక్ష్మణ్, సింగారం లక్ష్మణ్, దావుల శ్రీనివాస్, పెందూర్ ఈశ్వర్ తదిరులు పాల్గొన్నారు.



# కోట సుదర్శన్‌ను సన్మానించిన సెర్ఫ్ సిబ్బంది

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని సెర్ప్ ఐకేపీలో సహాయ ప్రాజెక్టు మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ 75వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ విఫ్ గంప గోవర్ధన్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఏపీఎంగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో కోట సుదర్శన్‌ను సిబ్బంది పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సీబీఓ అడిటర్ అడ్యాల గంగాధర్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం కోసం తన వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీసీలు లింగమయ్య, సాగర్, పోసాని, కవిత, విజయ్ పాల్గొన్నారు.



# విజయవంతమైన సామూహిక జాతీయ గీతాలాపన







**కాగజ్‌నగర్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తాలో మంగళవారం స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హాజరై జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషన్ ఎఎస్పి అచ్చేశ్వర్, కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, టౌన్ సీఐ రవీందర్, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, తహసీల్దార్ ప్రమోద్, మున్సిపల్







కమీషనర్ అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గిరీష్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా అన్ని గ్రామాల్లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని చింతగూడ కోయవాగు బ్రిడ్జిపై నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు హాజరైయ్యారు. ముందుగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ చింతగూడ విద్యార్థులు వివిధ వేశాధరణతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సోనియా, చింతగూడ, కోయవాగు సర్పంచ్‌లు ఆత్రం సంజీవ్, లక్ష్మి, కోయవాగు ఎంపిటిసి ఆస్మా కలీం, కార్యదర్శి గీత, కోయవాగు ఉప సర్పంచ్ ఆదె రాజు, చింతగూడ మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, ఆయా పాఠశాలల ప్రాధానోపాధ్యాయులు సుధాకర్, లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు తలండి లక్ష్మణ్, నాయకులు లెండుగురె శ్యామ్‌రావు, కలీం, నామ్‌దేవ్, అశోక్, దారబాపు, రమేష్, శ్యామ్‌సుందర్, విలాస్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

**పెంచికల్‌పేట్, ప్రభాతవార్త**

పెంచికల్‌పేట్ మండలంలోని మంగళవారం ఉదయం 11.30 గంటలకు ప్రతీ పాఠశాలలో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవం సందర్భంగా సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. జడ్పిఎస్ఎస్ పెంచికల్‌పేట్ పాఠశాల క్రీడామైదానంలో పెద్ద మొత్తంలో విద్యార్థులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమన్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్, ఎంపిడిఓ గంగాసింగ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి, నాయకులు బండు, ఉపాధ్యాయులు శ్రీధర్, లక్ష్మి, ఫారెస్టు అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన సామూహిక గీతాలాపన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ రాజేశం, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా ఎస్పి సురేష్‌కుమార్, డీఆర్ఓ కదం సురేష్ ముఖ్యఅథులుగా హాజరయ్యారు. ముందుగా నిర్ణయించిన సమయం ప్రకారం 11.30 నిమిషాలకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామూహిక జాతీయ గీతాలాపన అనేది దేశ భక్తిని తెలియజేస్తుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో చివరి వరకు ఈనెల 22వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో, కాగజ్‌నగర్ కేంద్రంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున దాతలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

**కెరమెరి, ప్రభాతవార్త**

కెరమెరి మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ, మహాత్మా జ్యోతిబాపులే విగ్రహాల వద్ద మంగళవారం నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలతో పాటు యువకులు, విద్యార్థులు ఘనంగా జాతీయ గీతాలాపన చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జాతీయ గీతాలాపన ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ గీతాలాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దుర్పతబాయి, ఎంపిపి మోతిరాం, వైస్ ఎంపిపి అబ్దుల్ కలాం, సర్పంచ్ బాయినబాయి, ఎస్ఐ వెంకటేష్‌తో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు, అన్నిశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**కౌటాల, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించిన జాతీయ గీతాలపనలో వందలాది మంది ఏకకాలంలో జాతీయ గీతం పాటి దేశభక్తిని చాటుకున్నారు. మండలంలోని బస్టాండ్ వద్ద పోలీసులు, అధికారుల ఆధ్వర్యంలో సామూహిక గీతాలాపనలో పాల్గొని ఐక్యతను చాటారు. గ్రామాల్లో సైతం సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొని దేశ భక్తిని చాటారు. అనంతరం సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ మనోహర్‌లు అందరికి పండ్లు, బిస్కెట్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బసర్కర్ విశ్వనాథ్, తహసీల్దార్ రాంలాల్, ఎంపిఓ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మౌనీష్, ఉప సర్పంచ్ తిరుపతి, ఎంపిటిసి మనీష్‌లతో పాటు మండలంలోని ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వర్తక వ్యాపారులు పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం కాగజ్‌నగర్ పట్టణంలోని 10వ వార్డులో ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ వార్డు కౌన్సిలర్ వనమాల విజయ రాము , విద్యావేత్తలు, మహిళలు, విద్యార్థులు , యువతీ, యువకులు పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు.

**జైనూర్, ప్రభాతవార్త**

ప్రభుత్వ దేశాల మేరకు దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద అన్ని ప్రభుత్వ, ప్రవైవేటు పాఠశాలల విద్యార్థులు, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు చేరుకుని ఉదయం 11.30 గంటలకు జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, రాష్ట్ర హజ్ కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, ఎంపిపి కుమ్ర తిరుమల, సీఐ రామకృష్ణ, తహసీల్దార్ సాయన్న, ఎంపిడిఓ ప్రభుదయ, ఎస్ఐ మధుకర్, సీడిపిఓ ఇందిరమ్మ, ఐకేపి ఏపిఎం సుజాత, ఏఓ పవన్‌కుమార్, సహకార సంఘం చైర్మన్ కనక యాదవ్‌రావు, మండల కోఆప్షన్ సభ్యుడు ఫోరోజ్‌ఖాన్, సర్పంచ్ పార్వతి లక్ష్మణ్, సీనియర్ నాయకులు మెస్రం అంబాజిరావు, గుల్షన్, భారతి, గ్లోబల్, కెరళ గ్రామర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మజర్ రజా, పోలిపెల్లి నరేందర్, నజీముద్దీన, షేక్ జమీర్, నాయకులు జన్నవార్ పవన్‌కుమార్, కనక గంగారాం, హైదర్, మజర్, షేక్ అబ్బు, మౌలా, బుతాలె కిరణ్, అన్ని పాఠశాల విద్యార్థులు, వ్యాపార వేత్తలు, నాయకులు పాల్గొన్నారు.







## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





## ఆసుపత్రుల్లో సాధారణ కాన్పుల శాతాన్ని పెంచాలి

**ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త**

కుమ్రం భీం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ కాన్పుల శాతం పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రైవేటు ఆసుపత్రుల్లోని వైద్యులకు నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణిలకు ఆపరేషన్‌ల శాతాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బర్త్ మానిటరింగ్ సిస్టం పోర్టన్‌ను ప్రారంభించిందని ఈ పోర్టల్‌లోనే ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం ప్రతీ డెలివరి కేసుకు సంబంధించిన వివరాలను ఈ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అదే విధంగా ఆయుస్మాన్ భారత్ డివిజనల్ మిషన్‌లో ప్రతీ ప్రైవేటు ఆసుపత్రి తమ వివరాలను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి డీఎంహెచ్ఓ సుధాకర్‌నాయక్, డిప్యూటి డెమో నాగలక్ష్మి, డిడిఎం శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## ఆపదలో సీఎం రిలీఫ్‌ఫండ్ అండగా ఉంటుంది

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**



ప్రజలు అనారోగ్యాల బారిన పడినప్పుడు సీఎం రిలీఫ్‌ఫండ్ ఆపదలో అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను నియోజకవర్గంలోని పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అందిస్తుందని వీటిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం రిలీఫ్‌ఫండ్ కింద విడుదలైన 56వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి స్పందన

**కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టి స్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి -చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు, బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో 32 మంది హాజరు కాగా 15 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని లయన్ డాక్టర్ కొత్తపల్లి క్షనివాస్ తెలిపారు. ఆపరేషన్‌లు అవసరం ఉన్న వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేపిస్తామని ఆయన తెలిపారు. ప్రతీ మంగళశారం కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్టు వసి, గోపి పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు

# జనగణమన.. జన'గళం'

**ఎక్కడివారక్కడే..**

**ఉప్పొంగిన జాతీయ భావం**

**ఉత్సాహంగా సామూహిక జాతీయ గీతాలాపన**

**రెపరెపలాడిన జాతీయ పతాకాలు**

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేళ జాతీయ భావం ఉప్పొంగుతోంది.. ఉరుకుల పరుగుల జీవితమైనప్పటికీ ప్రజలు దేశభక్తిభావాన్ని ఎలుగెత్తి చాటారు. మంగళవారం సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించాలని సిఎం కెసిఆర్ పిలుపునివ్వడంతో ఎక్కడివారక్కడ.. గుంపులుగా.. వేదికల వద్ద ప్రజలు గీతాలాపనలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఉన్నచోటనే ఉదయం 11.30 గంటలకు జనగణమన పాడి జన'గళ'మెత్తారు..

కరీంనగర్‌లోని మానేరు డ్యాంపైన జిల్లా వ్యవసాయశాఖ ఆద్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అధికారులంతా జాతీయ జెండా రంగులో విడిపోయి మానేరు డ్యాంపై జాతీయ జెండాకు వందనం చేస్తూ జనగణమన గీతాలాపన చేశారు. కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ పాల్గొన్నారు. జిల్లా వ్యసాయశాఖ అధికారి వాసిరెడ్డి శ్రీధర్, ఏడిఏలు, ఏవోలు, ఏఈవోలు, సిబ్బంది అంతా పాల్గొని తమ దేశభక్తిని చాటి స్ఫూర్తినింపారు. ప్రయాణంలో ఉన్న వాహనాలలో, వాహనాలపై వెళ్తున్న వారితో పాటు కూలీ పనుల్లో ఉన్న వారు సైతం పాల్గొనడం విశేషం.. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయితీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యాసంస్థలు, ప్రైవేట్ సంస్థల్లో, ముఖ్య కూడళ్లలో ఏకకాలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైక్ సెట్‌లను ఏర్పాటు చేసి వాటి ద్వారా జాతీయ గీతాలను వినిపించారు. ఎక్కడివారక్కడే జాతీయగీతానికి సెల్యూట్ చేసి నిలబడ్డారు. సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాల్లో జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు వారి ప్రాంతాల్లో పాల్గొన్నారు. కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, మేయర్ సునీల్‌రావు, సుడా చైర్మన్ జివి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపనతో జాతీయ భావం ఉప్పొంగింది.





# ఇండియా సూపర్‌సాఫ్ట్ పవర్‌గా ఎదగాలి

**దేశానికి దిక్సూచిగా తెలంగాణరాష్ట్రం**

**సామూహిక గీతాలాపనలో నేతలు గంగుల, వినోద్‌కుమార్**

*కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:*

భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి ఇండియా సూపర్ సాఫ్ట్ పవర్‌గా ఎదగాలని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ అన్నారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా



మంగళవారం పట్టణంలోని తెలంగాణచౌక్ వద్ద నిర్వహించిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో విధ్యార్థులు, నగరవాసులతో కలిసి వారు సామూహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 15 రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించుకోవాలని సిఎం కేసిఆర్ పిలుపునిచ్చారు. నేటి తరానికి స్వాతంత్ర్య ఉద్యమం గురించి స్పష్టమైన అవగాహన కల్పించేలా



చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య పోరాట యోధులు చరిత్రను కొందరు వక్రీకరిస్తున్నారన్నారు. మహాత్మా గాంధీ చరిత్రను నేటితరానికి తెలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని థియేటర్లలో మహాత్మాగాంధీ సినిమాను ప్రదర్శిసున్నామన్నారు. సూపర్ పవర్ అంటే అమెరికా, రష్యా దేశాలలో ఆర్మీ, అణ్వస్త్రాలు, జెట్ విమానాలు. బాంబర్స్ అని చదువుకున్నామని, రాబోయే 25 సంవత్సరాల వరకు భారతదేశం విద్యా, విజ్ఞానం, వ్యవసాయం, ఇండస్ట్రీస్ రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించి సూపర్ సాఫ్ట్ పవర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. 8 సంవత్సరాలలో టిఆర్ఎస్ పాలనలో వెనుకబడిన తెలంగాణ అభివృద్ధి సాధించి యావత్ దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. మనుషుల మద్య మానవత్వం, ప్రేమ, సహృద్బావ వాతావరణం నెలకొన్నప్పుడే శాంతిభద్రతలు సాధ్యపడతాయని, అప్పుడే భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, సిపి సత్యనారాయణ, సుడా చైర్మన్ జివి రామకృష రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కార్పోరేటర్లు, అధికారులు, ఉద్యోగులు, విధ్యార్థులు, ప్రజలు తదితరులున్నారు.

## దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పిన కవిసమ్మేళనం

**75 మంది కవులను సత్కరించిన అదనపు కలెక్టర్**

*కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:*

భారతదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పే విధంగా కవి సమ్మేళనం కార్యక్రమం జరిగిందని అదనపు కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్‌లాల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జన వల్లభ సాహితి వేదికలో నిర్వహించిన కవి సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశభక్తి, దేశ గొప్పతనం వంటి అంశాలపై కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించగా ఉత్కృష్టమైన 75 గొప్ప వ్యక్తులను ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. కవి సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు, ఉర్దూ కవులు తమ కవితల ద్వారా దేశగొప్పతనాన్ని చాటి చెప్పారు. అనంతరం 75 మంది కవులను అదనపు కలెక్టర్ శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. ఆర్డీవో ఆనంద్‌కుమార్, మెప్మా పీడీ రవీందర్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ నవీన్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అదికారి జనార్ధన్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, డిఎంహెచ్‌వో జువేరియా, డిపిఆర్‌వో అబ్దుల్ కలీం, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి తదితరులున్నారు.

# వజ్రోత్సవాలు దేశ చరిత్రలో ఓ అద్భుత ఘట్టం

**- భవిష్యత్ తరాలకు స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని తెలిపేందుకే...**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- జిల్లా వ్యాప్తంగా ఘనంగా సామూహిక గీతాలాపన**

*సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 16, ప్రభాతవార్త :*

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలు దేశ చరిత్రలో ఓ అద్భుత ఘట్టమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం వజ్రోత్సవాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. సరిగ్గా ఉదయం 11.30 గంటలకు జిల్లా వ్యాప్తంగా జనగణమణ గీతాన్ని ఆలపించారు. కొత్తచెరువు బండ్‌పై మున్సిపల్, పోలీస్ శాఖ సహకారంతో జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో జరిగిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వజ్రోత్సవ వేడుకలను నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. స్వాతంత్ర్య కోసం ప్రాణాలను అర్పించిన పోరాట యోదుల్ని స్మరించుకోవడం మన బాద్యత అన్నారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు సిఎం కెసిఆర్ ఈ నెల 8 నుంచి 22 వరకు పక్షం రోజుల పాటు బారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకలకు రూపకల్పన చేశారని కలెక్టర్ తెలిపారు. వజ్రోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలు, వార్డులు, జంక్షన్‌లు, అన్ని సంస్థలలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించామన్నారు.

**- మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాద్యత**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

జిల్లాలో నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల్లో అందరు ఊత్సాహంగా పాల్గొంటున్నారని స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించికోవడం అందరి బాద్యతని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. జాతీయ గీతం, పతాకం సహ జాతీయ చిహ్నాలను గౌరవించుకుంటూ వజ్రోత్సవా వేల భారత దేశాన్ని గొప్ప దేశంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ఆర్‌డిఓ శ్రీనివాసరావు, ఎఓ గంగయ్య, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు,







